
4th ANNIVERSARY
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు



వైజాగ్‌కు మరో ఐటీ దిగ్గజ కంపెనీ..

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 20 జూన్, 2025 | సంపుటి : 04 / సంచిక : 139/ పేజీలు : 8 / వెల : రూ.5/-



### ఏపీలో 1.30లక్షల ప్రాంతాల్లో...
## యోగా కార్యక్రమాలు

- యోగా మన జీవితంలో భాగం కావాలి
- రాష్ట్రమంతా ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు
- 9వ తరగతి నుంచి విద్యార్థులు యోగా చేయాలి
- గత నెల 21 నుంచి ఈనెల 21 వరకు యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం
- యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవాలి
- ఎల్లుండి రాష్ట్రంలో 1.30లక్షల ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు జరుగుతాయి
- ప్రపంచమంతా 8లక్షల ప్రాంతాల్లో యోగాడేలో పాల్గొంటారు
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**అమరావతి :** యోగా మన జీవితంలో భాగం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. యోగాంధ్రపై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. రాష్ట్రమంతా ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. 9వ తరగతి నుంచి విద్యార్థులు యోగా చేయాలన్నారు. భవిష్యత్తులో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ శిక్షణ, కోర్సులు నిర్వహించనున్నట్టు చెప్పారు. “గత నెల 21 నుంచి ఈనెల 21 వరకు యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. యోగాంధ్ర కోసం 2 కోట్ల మందిని టార్గెట్ పెట్టుకుంటే లక్ష్యానికి మించి 2.39 కోట్లమంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 2,600 మంది మాస్టర్ ట్రైనర్లను నియమించాలనుకుంటే 5,451 మంది వచ్చారు. యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవాలి. ఎల్లుండి రాష్ట్రంలో 1.30లక్షల ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు జరుగుతాయి. ప్రపంచమంతా 8లక్షల ప్రాంతాల్లో యోగాడేలో పాల్గొంటారు.”అని సీఎం చంద్రబాబు తెలిపారు.

2

### ఏడాదిలో సాధించిన
## విజయాలు..
డిప్యూటీ సీఎం పవన్ ప్రగతి నివేదిక

ఏడాది పాలన, అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రగతి నివేదిక పేరుతో లేఖ విడుదల చేశారు.





### అందుకే చేసి ఉంటారేమో.. షర్మిల ఫోన్ ట్యాపింగ్‌పై
## జగన్ కీలక వ్యాఖ్యలు..!

తెలంగాణలో ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం.. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కలకలం సృష్టిస్తోంది. ఈ అంశంలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరిగింది నిజమేనన్న షర్మిల.. కేసీఆర్, జగన్ కలిసే ఆ ఇన్ఫర్మేషన్‌ను షేర్ చేసుకున్నారని ఆరోపించారు.తన ఫోన్‌ను,తన భర్త ఫోన్‌నుట్యాప్ చేశారని చెప్పారు.


తెలంగాణలో ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం.. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కలకలం సృష్టిస్తోంది. ఈ అంశంలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరిగింది నిజమేనన్న షర్మిల.. కేసీఆర్, జగన్ కలిసే ఆ ఇన్ఫర్మేషన్‌ను షేర్ చేసుకున్నారని ఆరోపించారు. తన ఫోన్‌ను, తన భర్త ఫోన్‌ను ట్యాప్ చేశారని చెప్పారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలపై మాజీ సీఎం, వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత వైఎస్ జగన్ స్పందించారు. షర్మిల ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తొలిసారి స్పందించారు వైసీపీ అధినేత జగన్. వైఎస్ షర్మిల ఫోన్ ట్యాపింగ్ చేశారో.. లేదో.. తనకు తెలియదన్నారు. గతంలో తెలంగాణ రాజకీయాల్లో షర్మిల యాక్టివ్‌గా ఉన్నారు. అందుకే

..2వ పేజీలో

### చంపండంటూ ప్లకార్డుల ప్రదర్శనతో...
# ఆనందిస్తున్నారు

### పల్నాడు పర్యటన అనుమతులను జగన్ ఉల్లంఘించారు..

- ఇరుకు సందుల్లో సమావేశాలు నిర్వహించారు
- హింసను ప్రోత్సహించి పోలీసులపై నిందలు మోపారు
- రాష్ట్రంలో ఎప్పుడైనా ఇలాంటి పోకడలు చూశారా?
- చంపండంటూ ప్లకార్డుల ప్రదర్శనతో ఆనందిస్తున్నారు
- సమాజంలో ఇలాంటి పోకడలు చాలా ప్రమాదకరం
- గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లు, రౌడీలకు విగ్రహాలు పెడుతున్నారు
- భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకుడి గురించి ఆలోచించాలి
- గత ప్రభుత్వ హయాంలో జరిగిన అరాచకాలపై చర్యలు తీసుకుంటాం
- మీరు మారాలి.. లేకపోతే ప్రజలు మార్చాలి...మీరు మారండి..
- తప్పుడు పనులతో అతలాకుతలం చేస్తామంటే సరికాదు
- కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందే ఆ వ్యక్తి చనిపోయారు
- వైకాపా నేతల వాహనం ఢీకొని చనిపోతే పట్టించుకోరా?
- రౌడీయిజం చేయాలని అందరికీ మార్గదర్శనం చేస్తున్నారు
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాయునాయుడు




**అమరావతి:** పల్నాడు పర్యటన అనుమతులను జగన్ ఉల్లంఘించారని సీఎం చంద్రబాబు అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైకాపా అరాచకాలపై మండిపడ్డారు.“ఇరుకు సందుల్లో సమావేశాలు నిర్వహించారు. హింసను ప్రోత్సహించి పోలీసులపై నిందలు మోపారు. రాష్ట్రంలో ఎప్పుడైనా ఇలాంటి పోకడలు చూశారా? చంపండంటూ ప్లకార్డుల ప్రదర్శనతో ఆనందిస్తున్నారు. సమాజంలో ఇలాంటి పోకడలు చాలా ప్రమాదకరం. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లు, రౌడీలకు విగ్రహాలు పెడుతున్నారు. భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకుడి గురించి ఆలోచించాలి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అరాచకాలపై చర్యలు తీసుకుంటాం. మీరు మారాలి.. లేకపోతే ప్రజలు మార్చాలి. మీరు మారండి.. మారితే సమాజం అంగీకరిస్తుంది. తప్పుడు పనులతో అతలాకుతలం చేస్తామంటే సరికాదు. రాజకీయం చేస్తే వదిలిపెట్టను.. తాట తీస్తా. ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఇప్పుడు పరామర్శా? వైకాపా ప్రభుత్వం హయాంలోనే నాగమల్లేశ్వరరావు చనిపోయారు. కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందే ఆ వ్యక్తి చనిపోయారు. వైకాపా నేతల వాహనం ఢీకొని చనిపోతే పట్టించుకోరా? రౌడీయిజం చేయాలని అందరికీ మార్గదర్శనం చేస్తున్నారు” అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఏపీ, తెలంగాణ.. ఎవరి శక్తి మేరకు వాళ్ల ప్రాజెక్టులు
# కట్టుకుందాం..!!

### సముద్రంలో కలిసే నీటి వాడకంపై సమస్య సృష్టించడం ఎంత వరకు సమంజసం

- గోదావరి నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుకుంటున్నాయి..
- పోలవరం తప్ప మిగతావన్నీ అనుమతి రాని ప్రాజెక్టులే..
- మనం మనం కొట్లాడుకుంటే ఎవరికి లాభం?
- తెలంగాణపై ఎప్పుడైనా గొడవ పడ్డానా?
- కృష్ణాలో తక్కువ నీటిపై గొడవ పడితే లాభం లేదు...
- కొత్త ట్రైబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి..
- ఏపీ, తెలంగాణ ఎవరి శక్తి మేరకు వాళ్ల ప్రాజెక్టులు కట్టుకుందాం
- ఎవరూ ఎవరిపైనా పోరాడాల్సిన అవసరం లేదు..
- కూర్చుని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారమవుతాయి
- కొత్త అథారిటీ ఎలా కేటాయిస్తే అలా తీసుకుందాం
- కాళేశ్వరం ప్రాజెక్టుకు నేను ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**అమరావతి:** సముద్రంలో కలిసే నీటి వాడకంపై సమస్య సృష్టించడం



ఎంత వరకు సమంజసమని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదావరి నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుకుంటున్నాయని, పోలవరం తప్ప మిగతావన్నీ అనుమతి రాని ప్రాజెక్టులేనని చెప్పారు. “మనం మనం కొట్లాడుకుంటే ఎవరికి లాభం? తెలంగాణపై ఎప్పుడైనా గొడవ పడ్డానా? కృష్ణాలో తక్కువ నీటిపై గొడవ పడితే లాభం లేదు. కొత్త ట్రైబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి. ఏపీ, తెలంగాణ ఎవరి శక్తి మేరకు వాళ్ల ప్రాజెక్టులు కట్టుకుందాం. ఎవరూ ఎవరిపైనా పోరాడాల్సిన అవసరం లేదు. కూర్చుని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారమవుతాయి. గోదావరిలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయి. కృష్ణానదిలో మాత్రమే నీళ్లు తక్కువగా ఉన్నాయి. కొత్త అథారిటీ ఎలా కేటాయిస్తే అలా తీసుకుందాం. కాళేశ్వరం ప్రాజెక్టుకు నేను ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు ”అని చంద్రబాబు అన్నారు.

### ఎమ్మెల్యేల పనితీరుపై నివేదికలు
## తయారు చేస్తున్నాం

- ప్రతి ఎమ్మెల్యేకి పనితీరుకు సంబంధించి నివేదిక ఇస్తాం
- తల్లికి వందనం నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో
- జమ చేయడం 95 శాతం పూర్తయింది
- డేటా గ్యాప్, సాంకేతిక సమస్యల వల్ల 5 శాతం ఆగింది
- అమ్మఒడి నిబంధనలతోనే తల్లికి వందనం అమలు చేస్తున్నాం
- వైకాపా నేతలు విమర్శిస్తే అప్పటి నిబంధనలు తప్పు అన్నట్టే..
- తల్లికి వందనం నిధులు నా జేబులోకి వచ్చాయన్న విమర్శలు వచ్చాయి
- తప్పుడు విమర్శలపై న్యాయపరంగా చర్యలు తప్పక ఉంటాయి
- తల్లికి వందనం నిధులు నా జేబుల్లోకి వచ్చాయన్నారు..
- తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్

2 లో

**దిల్లీ:** ఎమ్మెల్యేల పనితీరుపై నివేదికలు తయారు చేస్తున్నామని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ తెలిపారు. గురువారం దిల్లీలో ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. “ప్రతి ఎమ్మెల్యేకి పనితీరుకు సంబంధించి నివేదిక ఇస్తాం. కొందరు ఎమ్మెల్యేలు పనితీరును మార్చుకోవాల్సిన అవసరం ఉంది. పనితీరు మార్చుకునేందుకు ఎమ్మెల్యేలకు 3 నెలలు గడువు ఇస్తాం. తల్లికి వందనం నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం 95 శాతం పూర్తయింది. డేటా గ్యాప్, సాంకేతిక సమస్యల వల్ల 5 శాతం ఆగింది. అమ్మఒడి నిబంధనలతోనే



సూర్య



# విద్యార్థులకు అదిరిపోయే గుడ్‌న్యూస్.. 3 రోజులు పాఠశాలలకు సెలవులు

**ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో వేసవి సెలవులు ముగిసి ఈనెల 12 నుంచి పాఠశాలలు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఇప్పుడు విద్యార్థులకు ఏకంగా మూడు రోజుల పాటు పాఠశాలలకు సెలవులు రానున్నాయి. దీంతో విద్యార్థులకు పండగే.. పండగ. మరి ఈ సెలవులు ఎందుకు వస్తున్నాయి? అన్ని పాఠశాలలకు వర్తిస్తాయా? లేదా అనేది తెలుసుకుందాం..**

పాఠశాలలకు సెలవులు వస్తున్నాయంటే విద్యార్థులు ఎగిరి గంతులేస్తారు. గత వారం కిందటనే ప్రారంభమైన పాఠశాలలు ఇప్పుడు మూడు రోజుల పాటు సెలవులు రానున్నాయి. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖ పట్నంలో స్వయంగా పాల్గొని ఆసనాలు వేయనున్నారు. యోగా ఏర్పాట్లలో భాగంగా విశాఖలోని అన్ని పాఠశాలలకు 20వ తేదీన సెలవు ప్రకటించింది ప్రభుత్వం. అటు ఏపీలోని పలు జిల్లాల్లో కూడా సెలవులను రానున్నాయి. అలాగే తెలంగాణలో కూడా పలు జిల్లాల్లో శుక్రవారం అంతర్జాతీయ యోగాదినోత్సవ ఏర్పాట్లలో భాగంగా కొన్ని పాఠశాలలు, కాలేజీలకు సెలవులు ప్రకటించాయి. ఇక ఈ నెల 20, 21వ తేదీల్లో సెలవులు ఇస్తున్నట్లు డీఈవో పేర్కొన్నారు. అటు ఆదివారం ఎలాగో సెలవు రోజు. ఇలా విద్యార్థులకు



వరుసగా మూడు రోజులు సెలవులు రానున్నాయి. ఇక శుక్రవారం,శని వారం రోజుల్లో ప్రతి స్కూల్లో విద్యార్థులకు యోగాసనాలపై శిక్షణ ఇవ్వనున్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉత్తర్వులు అమలు చేయాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా, అంతర్జాతీయ యోగా దే సందర్భంగా విశాఖలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. యోగాడేను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించుకున్న ఏపీ సర్కార్.. బీచ్ రోడ్డు లోని ప్రధాన వేదిక నిర్మాణం చేపట్టింది. ఇప్పటికే ఈ ఏర్పాట్లను మంత్రుల బృందం పర్యవేక్షిస్తోంది.

## ఎమ్మెల్యేల పనితీరుపై నివేదికలు తయారు చేస్తున్నాం

**(మొదటిపేజి తరువాయి)** తల్లికి వందనం అమలు చేస్తున్నాం. వైకాపా నేతలు విమర్శిస్తే అప్పటి నిబంధనలు తప్పు అన్నట్టే. తల్లికి వందనం నిధులు నా జేబులోకి వచ్చాయన్న విమర్శలు వచ్చాయి. తప్పుడు విమర్శలపై న్యాయపరంగా చర్యలు తప్పక ఉంటాయి. తల్లికి వందనం నిధులు నా జేబుల్లోకి వచ్చాయన్నారు.. ఏ జేబో అని వెదుకుతున్నా" అని ఎద్దేవా చేశారు.

### అందుకే చేసి ఉంటారేమో.. షర్మిల ఫోన్ ట్యాపింగ్‌పై

## జగన్ కీలక వ్యాఖ్యలు..!

**(మొదటిపేజి తరువాయి)** చేసి ఉంటారేమో అన్న అనుమానం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యవహారంతో తనకు సంబంధం లేదని వైఎస్ జగన్ తేల్చి చెప్పారు. అయితే, ఇది అన్నా చెల్లెల్ల వ్యవహారమే అయినా పక్క రాష్ట్రం అంశమైనా.. అవసరమైతే తమ ప్రభుత్వం విచారణ జరిపిస్తుందంటున్నారు ఏపీ మంత్రులు. దీనితో పాటు వైసీపీ హయాంలో చాలా కుట్రలు జరిగాయనీ.. అన్నీ బయటకు తీస్తామని చెప్పారు.

## ఆయనతో భేటీ నా జీవితంలో కీలక మలుపు..

### మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు!

ఏపీ మంత్రి నారా లోకేష్ ఢిల్లీ పర్యటనలో బీజీబీజీగా గడుపుతున్నారు. పలువురు కేంద్రమంత్రులతో సమావేశం అవుతూ రాష్ట్రానికి సంబంధించిన ప్రతిపాదనలు, విజ్ఞప్తులను వారి



దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర సమస్యలను పరిష్కరించేందుకు సహకరించాలని వారిని కోరారు. కేంద్రమంత్రులతో సమావేశం తర్వాత నేషనల్ మీడియాతో జరిగిన చిట్‌చాట్ సందర్భంగా ఆయన ప్రధాని మోదీతో కుటుంబ సమేతంగా భేటీ అయిన క్షణాలను గుర్తుచేసుకున్నారు. ప్రతి మనిషికి జీవితంలో కొన్ని కీలక మలుపులు ఉంటాయి. అలాగే ప్రధాని మోదీతో జరిగిన సమావేశం కూడా తన జీవితంలోని కీలక మలుపుల్లో ఒకటిగా నారా లోకేష్ తెలిపారు. ఆయనతో జరిగిన సమావేశం మాటలతో వర్ణించలేనిదని లోకేష్ అన్నారు. ప్రధాని మోదీ ఎవ్వరికీ ఇవ్వనంత సమయం తనకు ఇవ్వడమే కాకుండా.. గొప్ప ప్రేరణ స్ఫూర్తిని కూడా ఇచ్చారని లోకేష్ పేర్కొన్నారు. మోడీతో సమావేశం తర్వాత ఆయన మాటలు మననం చేసుకుంటూ చాలాసేపు ఆలోచించానన్నారు లోకేష్. జీవితంలో మున్ముందు ఇంకా ఎలా ఎదగాలి అనే అనేక సూచనలు సలహాలు మోదీ ఇచ్చారన్నారని లోకేష్ తెలిపారు. క్రమశిక్షణతో మెలుగు ప్రకృతిని ప్రేమించు అంటూ తన కుమారుడు దేవాన్ష్‌కు మోడీ చెప్పారన్నారు. మరోవైపు కేంద్రమంత్రులతో భేటీ సందర్భంగా రాష్ట్ర సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లినట్టు లోకేష్ తెలిపారు. వారు సానుకూలంగా స్పందించడంతో పాటు ఏపీకి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం గురించి కూడా ప్రతి ఒక్కరు అడిగారన్నారని తెలిపారు. ఇక ఏపిలో కూటమి ప్రభుత్వ పాలనపై ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడదని.. తప్పు చేసిన వారిని మాత్రం చట్ట ప్రకారం శిక్షించి తీరుతుందన్నారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసుకుంటూ ప్రజలకు మరింత దగ్గరవుతున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యేల పనితీరుపై నివేదిక తయారు చేస్తున్నామని. ఒక్కొక్క ఎమ్మెల్యేని పిలిచి వాళ్ల పనితీరుపై నివేదిక ఇస్తామన్నారు. కొంతమంది ఎమ్మెల్యేలు తమ పనితీరును మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు..అందుకు ఎమ్మెల్యేలకు 3 నెలల సమయం ఇస్తామని మంత్రి లోకేష్ తెలిపారు.

## సొంత అన్నను కడతేర్చిన కసాయి తమ్ముడు..

### నడిరోడ్డుపై సంచలనం సృష్టించిన మర్డర్..!

**భూ వివాదం ఆ సోదరులను రాక్షసులుగా మార్చింది. తోబుట్టువులే మానవ మృగాలు అయ్యారు. గట్టు పంచాయతీ వారిని రాక్షసులుగా మార్చి నిండు ప్రాణాలు బలి తీసుకునేలా చేసింది. మహబూబాబాద్ జిల్లాలో జరిగిన ఈ హత్య స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు.**

భూ వివాదం ఆ సోదరులను రాక్షసులుగా మార్చింది. తోబుట్టువులే మానవ మృగాలు అయ్యారు. గట్టు పంచాయతీ వారిని రాక్షసులుగా మార్చి నిండు ప్రాణాలు బలి తీసుకునేలా



చేసింది. మహబూబాబాద్ జిల్లాలో జరిగిన ఈ హత్య స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలంలో ఈ దారుణహత్య జరిగింది. సాగు భూమి సరిహద్దు వివాదంలో ముగ్గురు అన్నదమ్ముళ్ళ మధ్య నెలకొన్న పంచాయతీ అన్న హత్యకు దారితీసింది. సీరోల్ మండల కేంద్రానికి చెందిన వల్లపు లింగయ్య అనే వ్యక్తికి ఇద్దరు భార్యలు, ముగ్గురు కుమారులు ఉన్నారు. లింగయ్య తనకున్న 16 ఎకరాల భూమిని తన కుమారుల పేరు మీద పట్టా చేయించాడు. పెద్ద భార్య మరణించడంతో ఆమె తల్లిగారి ఊరిలో ఆమె పేరు మీద ఉన్న భూమిని అమ్మి సీరోల్ గ్రామంలో 16 ఎకరాల భూమిని కొనుగోలు చేశాడు. ఆమెకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. రెండో భార్యకు ఇద్దరు కుమారులు ఉన్నారు. లింగయ్య ముగ్గురు కుమారులకు సమానంగా భూమిని పంపిణీ చేశారు. జ్యేష్ఠ భాగంగా పెద్ద పెద్ద కుమారుడైన వల్లపు కృష్ణకు తండ్రి లింగయ్య ఒక ఎకరం భూమి అదనంగా పంచి ఇచ్చాడు. అప్పటి నుంచి వారి కుటుంబంలో గొడవలు మొదలయ్యాయి. భూ విషయంలో అన్నదమ్ముల మధ్య గొడవ ముదిరి పోలీస్ స్టేషన్ వరకు వెళ్ళింది. పోలీసులు విచారణ జరుపుతున్న క్రమంలోనే పెద్ద కొడుకు కృష్ణ దారుణ హత్యకు గురయ్యాడు. అతని తమ్ముడు నరేశ్, అతని స్నేహితులతో కలసి కత్తితో దాడికి పాల్పడగా కృష్ణ ఆక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రి లింగయ్యకు తీవ్ర గాయాలవగా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న సేరోల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు పాల్పడ్డవారిని వెంటనే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని మృతుని బార్య, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆందోళనకు దిగారు. మృతుని భార్య సత్యవతి పిర్యాదు మేరకు పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఇప్పటివరకు ఐదుగురిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. నిందితుల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

## శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్..

### ఇకపై తిరుమల తిరుపతిలో ఉచితంగా...

గత కొంత కాలంగా భక్తుల నుంచి ప్రైవేట్ వాహనదారులు అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని అనేక ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయని.. ఈ దోపిడీని అరికట్టేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. ఈ చర్యల వలన రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం, ప్రైవేట్ రవాణా నిర్వాహకులు అధిక ఛార్జీలను అరికట్టవచ్చునని భావిస్తున్నామని చెప్పారు. తిరుపతి -తిరుమల మధ్య తిరిగే బస్సులతో పాటు.. తిరుమలలోని ఇతర ముఖ్య ప్రాంతాలకు వెళ్లాలనుకునే భక్తులకు ఈ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నామని చెప్పారు. ఇప్పటికే ఈ విషయంపై ఆర్టీసీ అధికారులతో మాట్లాడినట్లు.. ఈ సేవలను ఉచితంగా అందించడానికి ఆర్టీసీ అధికారులు ఓకే చెప్పారని తెలిపారు. ఈ సేవల్లో భాగంగా మొదటి దశలో దాదాపు 150 బస్సులు అందుబాటులోకి వస్తాయి అన్నారు. టిటిడి ఇప్పటికే ఉచిత సేవలను అందించే పరిమిత సంఖ్యలో ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతోంది. ఎపిఎస్ఆర్‌టిసి బస్సులను చేర్చడం వల్ల ప్రైవేట్ టాక్సీలపై ఆధారపడటం గణనీయంగా తగ్గుతుందని భావిస్తున్నారు.

## వైజాగ్‌కు మరో ఐటీ దిగ్గజ కంపెనీ..

### వేల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు

**అమెరికన్ ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్ విశాఖ ఐటీ హబ్‌ను బలోపేతం చేయడానికి రూ. 1500 కోట్ల పెట్టుబడితో మెగా టెక్ సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఇందుకుగానూ సదరు కంపెనీకి 22 ఎకరాలు కేటాయిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక రాయితీగా ఎకరానికి 99 పైసలు మాత్రమే తీసుకోనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా 8000 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.**



విశాఖ నగరం ఐటీ రంగంలో మరో మెట్టు ఎక్కనుంది. అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన అమెరికన్ ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ కార్పొరేషన్ ఇప్పుడు విశాఖను తన తదుపరి గమ్యంగా ఎంచుకుంది. విశాఖలో ఐటీ హబ్‌ను మరింత బలోపేతం చేయడానికి కాగ్నిజెంట్ సంస్థ రూ. 1500 కోట్ల పెట్టుబడితో ఒక మెగా టెక్ సెంటర్ ను ఏర్పాటు చేయబోతోంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే 8000 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు లభించనున్నట్లు అంచనా. ఇది విశాఖ ఐటీ రంగానికి తిరుగులేని బలం కలిగించనుంది.

**ఐటీ హిల్స్‌లో 22 ఎకరాలు-ఎకరానికి 99 పైసలు...** ప్రాజెక్ట్‌ను వేగంగా అమలు చేసే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖ ఐటీ హిల్స్‌లో 22 ఎకరాల భూమిని కాగ్నిజెంట్‌కు కేటాయించేందుకు అంగీకరించింది. ఇది సాధారణ ధరలకు కాదు - ప్రోత్సాహక ధరగా ఎకరానికి 99 పైసలే వసూలు చేయనుంది. ఇది ఐటీ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనం.

**ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం..** ఈ ప్రతిపాదనతో పాటు మొత్తం 19 కంపెనీల పెట్టుబడుల అంశాలు ప్రభుత్వం ముందుకు వచ్చాయి. ఇవన్నీ స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఆమోదించారు. SIPBకు వచ్చిన ప్రతిపాదనల విలువ రూ. 28,546 కోట్లు. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 30,270 మందికి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు అంచనా.

**వేగంగా అనుమతులు..** రాష్ట్ర అభివృద్ధికి పెట్టుబడులు ఎంతో కీలకం కావడంతో, ప్రతీ సంస్థ ప్రతిపాదనను వేగంగా పరిశీలించి అవసరమైన అనుమతులు వెంటనే జారీ చేయాలని మంత్రులు, అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంగా ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగావకాశాలు కల్పించేవి ప్రాధాన్యతతో పరిశీలించండి అని ఆయన తేల్చిచెప్పారు.

**విశాఖ-ఆంధ్రప్రదేశ్‌కు ఐటీ ముఖద్వారం..**ఈ పెట్టుబడులు, ప్రభుత్వ ప్రోత్సాహం, నాయకత్వ స్థాయిలో తీసుకునే నిర్ణయాలు చూస్తే విశాఖపట్నం త్వరలోనే దక్షిణ భారతదేశంలో ఒక ప్రధాన ఐటీ డెస్టినేషన్‌గా మారనుందనీ ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కాగ్నిజెంట్ వంటి ప్రపంచ స్థాయి కంపెనీలు రావడం అనేది ఈ మార్గాన్ని మరింత దృఢంగా నిర్ధారిస్తోందన్నది ప్రభుత్వ వర్గాల విశ్లేషణ.

### చిరుధాన్యాల్లో మోదీ యోగాసనాలు.. కళా రూపానికి జీవం.. చూస్తే ఔరా అనాల్సిందే..!

యోగాను విశ్వవ్యాప్తం చేసి.. ప్రపంచ దేశాలు భారత వైపు చూసేలా చేశారు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఇప్పుడు యోగాను జీవితంలో భాగం చేసి విశాఖ వేదికగా మరో రికార్డు సృష్టించబోతున్నారు. 11వ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా రికార్డు నెలకొల్పేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్న వేళ.. విశాఖకు చెందిన కళాకారుడు తనదైన శైలిలో అభిమానాన్ని చాటుకున్నాడు. ప్రధాని మోదీ మెచ్చిన యోగాతో పాటు..



ప్రధాని నచ్చిన ఆహారమైన చిరుధాన్యాలతో చిత్ర పటాలను వేశాడు. అదీ కూడా మోదీ యోగాసనాలతో అద్భుతమైన చిత్రాన్ని ఆవిష్కరించాడు. కలర్స్‌తో కాకుండా కేవలం మిల్లెట్స్‌తోనే చిత్ర కళా రూపాలకు జీవం పోసి ఔరా అనిపించాడు. విశాఖకు చెందిన మోకా విజయ్ కుమార్ ప్రపంచ ప్రసిద్ధ చిరు ధాన్యాల చిత్రకారుడు. సందర్భానికి అనుగుణంగా భారతీయ ఆహార ధాన్యమైన మిల్లెట్స్ ను ప్రపంచ దేశాలకు పరిచయం చేస్తూ గుర్తింపు తీసుకొస్తున్నాడు. మోదీ మెచ్చిన చిరు ధాన్యాలను తన కళతో విశ్వవ్యాప్తం చేస్తున్నాడు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యోగాను ప్రపంచానికి పరిచయం చేసి పదేళ్లు పూర్తయింది. ప్రపంచ వ్యాప్తంగా యోగ దినోత్సవ వేడుకలు ఏటా జరుపుకుంటుంది. 11వ ఏట విశాఖ వేదికగా మరో రికార్డును సృష్టించబోతున్న నేపథ్యంలో.. మోదీ మెచ్చిన చిరుధాన్యాలతో.. ప్రధానికి నచ్చిన యోగాను ప్రత్యేకంగా తనదైన శైలిలో ఆవిష్కరించాడు విజయ్ కుమార్. మోదీ యోగాసనాలు చేసేలా చక్కగా అభివర్ణిస్తూ చిత్రాలు రూపొందించాడు. చిరుధాన్యాలతో ఎంతో చక్కగా.. మోదీ యోగాసనాలు వేస్తున్నట్టు 8 అద్భుత చిత్రాల తో ఓ ఫ్రేమ్ రూపొందించాడు.

**మిల్లెట్స్ తో నేచురల్‌గా.. తదేకంగా చూస్తేనే గాని..** ప్రపంచ యోగా దినోత్సవ లోగోను కూడా అందంగా తీర్చిదిద్దాడు. సుఖాసనంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యోగ తో ఉన్నట్టుగా ప్రధాన చిత్రాన్ని రూపొందించాడు. చుట్టూ మరిన్ని యోగాసనాలు చేస్తున్నట్టు చిత్రాలు మిల్లెట్స్ తో ఆవిష్కరించాడు మోకా విజయ్ కుమార్. వృశ్చికసనం, ఏకపాదాసనం, ధనురాసనం.. ఇలా ఒక్కొక్క చిత్రం ఆశ్చర్యం కలిగించేలా తీర్చిదిద్దాడు. ఆ చిత్రాలు ఎంతలా ఉన్నాయంటే తదేకంగా చూస్తే గాని.. చిరు ధాన్యాలతో రూపొందించిన చిత్రమా అని ఔరా అనక మానరు.

**స్కిన్ టోన్‌కు తగ్గట్టుగా మిల్లెట్స్ ఎంచుకుని..** 45 రోజులపాటు శ్రమించి, ఈ చిత్రాన్ని రూపొందించాడు విజయ్ కుమార్. కొర్రలు, సాములు, నల్ల సాములు, రాగులు అరికెలు ఐదు రకాల మిల్లెట్స్‌ను ఈ చిత్రాల కోసం వినియోగించాడు. ప్రధానమంత్రి స్కిన్ టోన్ కు తగ్గట్టుగా మిల్లెట్స్ ను జత చేస్తూ అద్భుత చిత్రాన్ని ఆవిష్కరించాడు. చిరు ధాన్యాలు అంటే మిల్లెట్స్ తో రూపొందించిన ఈ చిత్రాలను తదేకంగా చూస్తే గానీ నమ్మలేరు. ఈ చిత్రల కోసం రక రకాల మిల్లెట్స్ ను వినియోగించారు మోకా విజయ్ కుమార్. స్కిన్ టోన్, ఆర్ట్ షేడ్ కు అనుగుణంగా అరికెలు, కొర్రలు, సామలు నల్ల సామలు, అంటు కొర్రలతో నేచురల్ కలరింగ్ చేశారు. దగ్గర నుంచి చూస్తే గాని.. ఆ చిత్రం చిరుధాన్యాలతో చేసినట్టు అనిపించదు. ఎందుకంటే అంతలా తన ప్రతిభ అంతటినీ జోడించి కళారూపానికి జీవం పోశాడు. మిల్లెట్స్ తో రూపొందించిన ఈ కళారూపాలను చూసి ఔరా అంటున్నారు సందర్శకులు..

# ఏడాదిలో సాధించిన విజయాలు..

### డిప్యూటీ సీఎం పవన్ ప్రగతి నివేదిక

**ఏడాది పాలన, అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రగతి నివేదిక పేరుతో లేఖ విడుదల చేశారు.**

**అమరావతి:** ఏడాది పాలన, అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రగతి నివేదిక పేరుతో లేఖ విడుదల చేశారు. ఏడాది క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయానికి అండగా నిలిచి, రాష్ట్రాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రం నియంతృత్వ పాలకుల పాలనలో నలిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధికి దూరమై శాంతిభద్రతలు క్షీణించి, యువత భవిష్యత్తుపై నీలి మేఘాలు కమ్ముకొని, మహిళలకు రక్షణ కరువై.. రాజధాని నిర్మాణం ఆగిపోయిన సమయంలో ప్రజలు కూటమికి అధికారం కట్టబెట్టారన్నారు. రాష్ట్రాన్ని రక్షించేందుకు, ప్రజాస్వామ్య పాలన పునరుద్ధరించేందుకు ప్రధాని మోదీ, సుదీర్ఘ రాజకీయం అనుభవం కలిగిన నాయకుడు, సీఎం చంద్రబాబు సారథ్యంలో పోటీ చేశామని, అందరి సమష్టి సహకారంతో ఎన్డీయే కూటమి 164 అసెంబ్లీ సీట్లు గెలిచి 94శాతం స్ట్రైక్ రేట్‌తో చారిత్రాత్మక విజయం సాధించిందని గుర్తు చేశారు. ఇంతటి గెలుపును అందించిన ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు, రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని వివరించారు. గత ఐదేళ్లలో జరగని అభివృద్ధిని.. ఏడాది కాలంలోనే చేసి చూపిస్తూ, ప్రజలతో పాటు, పెట్టుబడి దారుల్లో విశ్వాసాన్ని నింపడానికి కృషి చేశామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, సుపరిపాలనను చూసి నేడు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారాలు అందిస్తుండటంతో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తోందని తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. రాజకీయాల్లో, ప్రభుత్వంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని పరితపించే వ్యక్తిగా.. ఏడాది కాలంలో తన శాఖల ద్వారా




చేసిన అభివృద్ధిని, సాధించిన విజయాలను ప్రజల ముందు ఉంచుతున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల సమగ్ర నివేదికను ప్రజలందరూ నిశితంగా పరిశీలించి ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గుర్తించాలని కోరారు. రాబోయే నాలుగేళ్లలో ఇంతకు రెట్టింపు అభివృద్ధి చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తామని, దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తున్న ఉన్నతాధికారులు, ఉద్యోగులను అభినందించారు.

### రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుని

# పరామర్శించిన ఆళ్ళ

**గన్నవరం జూన్ 19 సూర్య న్యూస్ :** విశాఖ జిల్లా రాజకీయ, కార్మిక, సామాజిక రంగాలలో విశిష్ట సేవలందించిన మాజీ టీడీపీ ఎమ్మెల్యే,యాదవ సంక్షేమ సంఘం నేత,



శ్రమశక్తి అవార్డు గ్రహీత కీర్తిశేషులు శ్రీ పల్లా సింహాచలం, మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, విశాఖపట్నం సీతం పేట లోని వారి నివాసానికి,సాగు నీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు చేరుకుని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన కుమారులు రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావుని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఇదే విషయమై ఈరోజు సాయంత్రం రంగన్నగూడెం నుండి ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే టీడీపీ కార్మిక నేత పల్లా సింహాచలం మృతి రాష్ట్ర కార్మిక రంగానికి తీరని లోటు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు సుజి కృష్ణారావు, మాజీ శాసన సభ్యులు పీలా గోవింద సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని

# విజయవంతం చేద్దాం

**పాణ్యం జూన్ 19 సూర్య న్యూస్:** ఈనెల 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం ను విజయవంతం చేయాలని పాణ్యం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు.




ఈరోజు ఆయన మండల విద్యాధికారులతో కలిసి యోగా డే నిర్వహించి స్థలాలను పరిశీలించారు మరియు ఏర్పాట్ల గురించి మండల విద్యాధికారులతో చర్చించారు. పాణ్యం మండల కేంద్రంలో శ్రీకృష్ణ దేవాలయం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం మరియు విజయానికేతన్ పాఠశాలలో యోగా డేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మండలంలోని ప్రజలు యోగా కార్యక్రమాల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు కోటయ్య మరియు సుబ్రహ్మణ్యం, విజయానికేతన్ పాఠశాలల డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

### నాయకుడు ఇంట దశదిన కార్యక్రమానికి

# హాజరైన చల్లా బాబు

**చౌడేపల్లి జూన్ 19 సూర్య న్యూస్ :** తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడు సీనియర్ నాయకుడు ఆవుల రామచంద్రయ్య సతీమణి మునిరత్నమ్మ దశదిన కార్యక్రమానికి



పుంగనూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డిలు హాజరయ్యారు దివంగత మునిరత్నమ్మ చిత్రపటానికి పూలమాలవేసి వారి ఇరువురు ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోబార్ గ్యాస్ గుంతలో పడి ఆవు మృతి

**రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి మృతి చెందిన ఆవు రైతు**

**చిలమత్తూరుజూన్ 19సూర్య న్యూస్:** మండల పరిధిలో ని వీరాపురం పంచాయతీ



వెంకటాపురం గ్రామం లో మారెప్ప కు చెందిన సీమావు చెరువులో తవ్వి న గోబార్ గ్యాస్ గుంతలో పడి గురువారం చనిపోయింది,దాదాపు 80,000విలువ అవు ఉందని కుటుంబ పోషణ కోసం అప్పు చేసి నెల క్రితం కొన్నానని ఇప్పుడు అప్పులు పాలు అవడమేకాక కుటుంబ పోషణ యాల చేయాలో తెలియదు అని ప్రభుత్వం కానీ దాతలు కానీ ఆదుకోవాలని రైతు కన్నీరు మున్నీర్ అయ్యాడు.

# నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

**జనసేన జిల్లా అధ్యక్షులునీ కలిసిన నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు**

**గుంతకల్లు జూన్ 19 సూర్య న్యూస్ :** నియోజకవర్గం లో పలు సమస్యలన్నీ పరిష్కరించే దిశగా చూడాలని జనసేన జిల్లా అధ్యక్షులు మరియు అహుడా చైర్మన్ టి.సి వరుణ్ కి



గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు విన తి పత్రం సమర్పించారు. అ నంతరం జనసేన పార్టీ నాయ కులు హరికేరి జీవన్,పూల రమణ ,బాలాజీ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నో సమ స్యలున్నాయి వీటితోపాటు నియో జకవర్గంలో కూడా పార్టీతో కలిసి నడవాలని చాలామంది జనసైనికులు వీర మహిళలు శక్తి చూపుతున్న కేవలం కొందరి పార్టీకి చాలామంది దూరమ వుతున్నారు.ఇప్పుడున్నటువంటి జనసేన పార్టీ నాయకులు ఏ మాత్రం ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వకుండా కొంతమందికి మాత్రమే కార్యక్రమాల గురించి తెలియజేస్తూ పార్టీని గ్రౌండ్ లెవెల్ లోకి తీసుకువెళ్ళకుండా కేవలం కొందరి మధ్యనే ఉండటంవల్ల ఇలా ఉంటే రాబోయే రోజుల్లో పార్టీ మనుగడ సాధించడం కష్టమన్నారు.ఎందుకంటే గుంతకల్లు నియోజకవర్గంలో పార్టీ కోసం పనిచేస్తామంటే మాకు తెలియకుండా పార్టీ కార్యక్రమాలు చేయకూడదు మేము పార్టీ కష్ట కాలంలో ఉన్నాము ఇప్పుడు అందరూ వస్తారని ఎద్దేవా చేస్తారు వారి కోసమే పార్టీ స్థాపించలేదు కదా అందరికోసం పార్టీ స్థాపించారు.అందరూ కలిసికట్టుగా ఉండి పార్టీ కోసం పనిచేసేలా చూడాలని జిల్లా అధ్యక్షులకు తెలిపారు జిల్లా అధ్యక్షుడ జిల్లా అధ్యక్షులు వరుణ్ మాట్లాడుతూ గుంతకల్ నియోజకవర్గం అభివృద్ధికి సహకరించడమే గాక జనసేన పార్టీలో అందరికీ న్యాయం జరిగేలా ఒకసారి సమావేశం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### సీతపల్లి వాగులో మృతిచెందిన యువకుల కుటుంబాలను...

# పరామర్శించిన ఎమ్మెల్యే బత్తుల

**కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం**







**తూర్పుగోదావరి/ సీతానగరం జూన్ 19సూర్య న్యూస్:** సీతపల్లి వాగులో దురదృష్టవశాత్తూ ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు యువకుల కుటుంబాలను రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పరామర్శించారు. మృతదేహాల పోస్టుమార్టం అనంతరం రాంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబసభ్యులను ఓదార్చారు. మృతుల కుటుంబాలకు తన సొంత నిధుల నుంచి లక్ష రూపాయల చొప్పున మొత్తంగా రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. తూర్పుగోదావరి కోరుకొండ మండలానికి చెందిన కోటికేశవరం గ్రామస్తులు పీతల రాకేష్ (21), మంచం శ్రీహర్ష అనే యువకులు స్నానార్థం సీతపల్లి వాగులోకి దిగి నీటి ప్రవాహానికి గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు సహాయక చర్యలు చేపట్టి మృతదేహాలను బయటకు తీశారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదం అలముకుంది. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, "ఇది హృదయ విదారక ఘటన. వారి కుటుంబాలకు మనోధైర్యం కలిగించడంతో పాటు భవిష్యత్తులో అవసరమైన అన్ని రకాల సహాయసహకారాలు అందిస్తాం" అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మృత యువకుల అంత్యక్రియల ఏర్పాట్లను సమీక్షించి, సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన సహకారం అందించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

### ఘనంగా రాహుల్ గాంధీ...

# జన్మదిన వేడుకలు

**పినపాక జూన్19 సూర్య న్యూస్:** అంబేద్కర్ సెంటర్ మహిళా మండలి సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురజాల గోపి ఆదేశానుసారం జాతీయ



కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల సంద ర్భంగా రేణుకా చౌదరి క్యాంపు కార్యాలయంలో అధ్యక్షురాలు పూనం సరోజ, కార్యదర్శి ఎండి షబానా కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో అక్షర మహిళా మండలి సభ్యులు బొడ్డు సౌజన్య కిరణ్, రెడ్డబోయిన రేణుక, శ్యామల దేవి, నాంపల్లి రమణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి నూరుద్దీన్, పింగళి మాధవరెడ్డి, షరీఫ్ పాష, ఆఫీస్ ఇంచార్జి సత్యనారాయణ, సోషల్ మీడియా ఇంచార్జ్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### దూర భారం తగ్గించేందుకే

# ఆటో ఏర్పాటు

**పేద విద్యార్థుల చదువుకై ఉపాధ్యాయుల తోడ్పాటు**

**చర్ల జూన్ 19 సూర్య న్యూస్:** పాఠశాలకు వెళ్లి చదుకోవా లంటే...దూర భారం వల్ల కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంటి వద్దనే ఉంచుకొని వారిని నిరక్షరా




స్యులుగా తయారు చేస్తున్నా రనే ఉపాధ్యాయులు గ్రహిం చారంతే ఇంకేముంది.చర్ల మండలం, కలివేరు గ్రామంలోని ఎంపి యుపిఎస్ లోనా ఉపాధ్యా యులు ఒకరినొ కరు కలిసి కట్టుగా కంట్రిబ్యూ షన్ చేసి దూరంగా ఉన్న విద్యార్థుల కోసం ఏకంగా ఒక ఆటోను ఏర్పాటు చేశారు. పూజించే పెదవుల కన్నా...సాయం చేసే చేతులు మిన్నా...అనే నానుడిని ఉపాధ్యాయులు అమలుచేసి చూపించారు.ఈ నేపథ్యంలో పాఠశాలకు దూరంగా ఉండి రావటానికి ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు కోసం ఉపాధ్యాయుల సహకారంతో ఆటోను ఏర్పాటు చేసి గురువారం ప్రారంభించారు.

### విద్యార్థుల సమయానికి తగ్గట్టు...

# బస్సు సమయాన్ని మార్చండి

**గుంతకల్ బస్సు డిపో మేనేజర్ కు గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం లెటర్ ప్యాడ్ ద్వారా వినతిపత్రాన్ని అందజేసిన దేగులహాల్ గ్రామ సర్పంచ్ నీలకంఠ**

**ఏపీ స్టేట్ బ్యూరో జూన్ 19 సూర్య న్యూస్ :** విద్యార్థుల పాఠశాల, కళాశాలల సమయానికి తగ్గట్టుగా దేగులహాల్ గ్రామం నుండి వెళ్లే బస్సు సమయాన్ని మార్చాలని గుంతకల్ బస్సు డిపో మేనేజర్ గంగాధర్, ఎస్టిఐ కృష్ణ నాయక్ బుధవారం దేగులహాల్ సర్పంచ్ నీలకంఠ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారి సహకారంతో ఆయన లెటర్ ప్యాడ్ పై గుంతకల్ నుండి దేగులహాల్ గ్రామానికి వెళ్లే బస్సు సమయాన్ని విద్యార్థుల పాఠశాల సమయానికి తగ్గట్టు మార్చాలని ఎమ్మెల్యే లెటర్



ప్యాడ్ పై డిపో మేనేజర్ ను కోరుతున్నట్లు తమకు ఇచ్చారని, ఆ లెటర్ ప్యాడ్ ద్వారా డిపో మేనేజర్ ను మరియు ఎస్టిఐ కృష్ణా నాయక్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశామన్నారు. అదేవిధంగా విద్యార్థుల పాఠశాలల సమయాన్ని, వారి ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బస్సు సమయాన్ని మార్చాలని కోరామన్నారు. అదేవిధంగా ఉజ్వల భవిష్యత్తు కోసం సహకరించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

# బిజేపి అభివృద్ధి కరపత్రాలు పంపిణీ

**చౌడేపల్లి జూన్ 19 సూర్య న్యూస్ :** పుంగనూరులోని రామ్ నగర్ కాలనీ నందు పుంగనూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు యం జగదీష్ రాజు ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



ప్రమాణ స్వీకారం చేసి 11 సంవత్సరాలు అయిన సందర్భంగా అభివృద్ధికి సంబంధించి కర పత్రాలను ప్రతి ఒక్కరికీ ఇస్తూ పథకాల గురించి వివరించడం జరిగింది.అలాగే కార్యక్రమంలో వికాసిత్ భారత్ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర యువ మోర్చా ఉపాధ్యక్షులు మదాస్ లోకేష్ జిల్లా ఉపాధ్యక్షురాలు మల్లికా రాణి,పెద్దమటం బాబు, చౌడేపల్లి మండల అధ్యక్షులు మనోహర్,నానా బాల కుమార్, ఉత్తరాది హరిప్రసాద్,వెంకటరెడ్డి, నాగరాజ, మంజు, ఆదినారాయణ, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్

### ఒకే ఏడాదిలో సాఫ్ నుంచి బయటకు... నెట్ ఎన్‌పిఎ జీరో

### డివిడెండ్ మళ్లీ మొదలైందంటూ చైర్మన్ శంకరరావు వెల్లడి


**రాజమహేంద్రవరం (సిటీ )జూన్ 19సూర్య న్యూస్:** తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిన ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకును గాడిలో పెట్టామని బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావు వెల్లడించారు. గత ఏడాది జూలైలో నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన 11 నెలల వ్యవధిలోనే బ్యాంకును సాఫ్ ఆంక్షల నుంచి బయటకు తీసుకువచ్చామని, రూ.5 కోట్ల నికర నష్టం నుంచి రూ.12.54 కోట్ల నికర లాభ స్థాయికి చేరుకున్నామని తెలిపారు.గత పాలకవర్గ నిర్వాకంతో 22.45%కు పెరిగిన ఎన్‌పిఎను 5.71%కి తగ్గించామని, అందులోనూ నెట్ ఎన్‌పిఎని పూర్తిగా శూన్యంగా చేయడం ఒక పెద్ద విజయమని చెప్పారు. ఈ మేరకు గురువారం విలేకరుల సమావేశంలో చైర్మన్ శంకరరావు మాట్లాడారు. వైస్ చైర్మన్ పోలాకి పరమేశ్వరరావు, డైరెక్టర్లు రంగబాబు, శ్యాంకుమార్, శ్రీనివాసరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 2019 నుంచి నాలుగేళ్ల పాటు డివిడెండ్ లేకుండా నష్టపోయిన మెంబర్లకు ఈసారి 12% డివిడెండ్ అందజేస్తున్నట్లు ప్రకటించారు. మార్చి 31 నాటికి బ్యాంకు మూలధనం రూ.16.46 కోట్లు, డిపాజిట్లు రూ.678.23 కోట్లు, రుణాలు రూ.474.84 కోట్లు, సీడీ రేషియో 70.01 శాతంగా ఉన్నాయని వెల్లడించారు. లాభాల్లోకి బ్యాంకు ఇతర బ్యాంకులు ఎదుర్కొంటున్న




ఇబ్బందుల నేపథ్యంలో కూడా 2011-12 సంవత్సరాలకు సంబంధించి రూ.72 లక్షల ఇన్‌కమ్ ట్యాక్స్ రిఫండ్ రాబట్టామని తెలిపారు. మొత్తం 31 కోట్ల రూపాయల వడ్డీ ఆదాయం, 12.54 కోట్ల రూపాయల నికర లాభం సాధించామన్నారు. సైబర్ మోసాలను ఎదుర్కొనేలా బ్యాంకును క్లౌడ్ ఆధారిత బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకెళు న్నట్లు తెలిపారు. ఫోన్ పే, గూగుల్ పే వంటి సౌకర్యాలు అందుబాటులోకి రాబోతున్నాయని వెల్లడించారు. నూతనంగా కోటగుమ్మం బ్రాంచ్‌ను ప్రారంభించామన్నారు. ఖాతాదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పెద్దసైజు లాకర్లు ఏర్పాటు చేశామని చెప్పారు. గౌరవ వేతనం విద్యార్థులకుతన చైర్మన్ గౌరవ వేతనాన్ని ప్రతిభగల పేద విద్యార్థులకు అందజేస్తున్నట్లు శంకరరావు తెలిపారు. ఈ ఏడాది 55 మంది విద్యార్థులకు రూ.4.68 లక్షల స్కాలర్‌షిప్‌ను నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశామని తెలిపారు.గత నామినేటెడ్ పాలకవర్గం బ్యాంకును నాశనం చేసిందని, డిపాజిట్లు పెంచక, రుణాల మంజూరుపై దృష్టి పెట్టకపోవడం వల్ల బ్యాంకు వెనక్కి వెళ్లిందని వైస్ చైర్మన్ పోలాకి పరమేశ్వరరావు విమర్శించారు. కూటమి మద్దతుతో శంకరరావు తిరిగి చైర్మన్ అయ్యాక మళ్లీ బ్యాంకు అభివృద్ధి బాట పట్టిందన్నారు. బ్యాంకు వ్యవస్థాపకుడైన సరిపెల్ల విశ్వేశ్వర వరప్రసాద్ ఆశయాలకు అనుగుణంగా శంకరరావు బ్యాంకును మరింత అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని డైరెక్టర్లు అన్నారు. వచ్చే నాలుగేళ్లలో బ్యాంకు మరింత ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.106 ఏళ్ల చరిత్ర గల ఆర్యాపురం బ్యాంకు, మళ్లీ పురోగమనం వైపు పరుగులు పెడుతుండడం అభినందనీయం.

## ఘనంగా చల్లాపల్లి బాబు రెడ్డి
# వైకుంఠ సమారాధన

**హిందూపురం జూన్ 19సూర్య న్యూస్:** దివంగత నేత చల్లపల్లి బాబు రెడ్డి నివాసంలోఘనంగావైకుంఠ సమారాధన యలహంకాలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి, నివాళులర్పించి. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి , ఎలహంక ఎమ్మెల్యే విశ్వనాథ్ రెడ్డి , ఎమ్మెల్సీ %�a% కుప్పం ఇంచార్జ్ భరత్ తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

**డోన్ జూన్ 19 సూర్య న్యూస్:** రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరు రియల్ హీరోలే అని డోన్ స్టేట్ బ్యాంకు మేనేజర్ హరికృష్ణ అన్నారు. గురువారం నాడు స్థానిక స్టేట్ బ్యాంకు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకు ప్రారంభమై 70 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్బంగా సామాజిక బాధ్యతగా దేశ వ్యాప్తంగా 70000 వేల రక్త యూనిట్లను సేకరిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా డోన్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న క్లబ్ హౌస్ లో నేడు మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసి రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. రక్తదానం చేయడానికి ఆసక్తి కలవారు బ్రాంచ్ మేనేజర్ 9182082532, స్ఫూర్తి మధు 7989474725 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.




## ఈ నెల 21న యోగ దినోత్సవాన్ని
# విజయవంతం చేయండి

**చర్ల జూన్ 19 సూర్య న్యూస్:** ఈ నెల 21న యోగ దినోత్స వాన్ని చర్లలోని వేదిక కళాభవన్ (రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం)లో జరగ నున్నదని మండల ప్రజలంతా కలిసి విజయవంతం చేయాలని యోగ సాధన సమితి గురువారం కోరింది. ఈ దినోత్సవం ఈ నెల 21న ఉదయం 6 నుంచి 7.30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్బంగా ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. యోగ అనేది ప్రకృతి మనకు ప్రసాదించిన వరమని పేర్కొన్నారు. మన శరీరంలో మన అవయవాలు సక్రమంగా పని చేయుటకు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, ఆయుర్దాయాన్ని పెంచుకోవడానికి, మన పతంజలి మహర్షి మనకి అందించిన అష్టాంగ యోగ నియమాలు, యోగాసనాలు, ప్రాణాయామము మనకు చాలా అవసరమని తెలిపారు. ప్రపంచమంతా భారత దేశ ప్రాచీనా యోగ, ఆయుర్వేదం, ఓంకారం మొదలైన వాటిని అనుసరిస్తున్నాయని, అందరూ పాల్గొని, మన యోగ గొప్పతనాన్ని అందరికీ తెలయచేద్దామని కోరారు.




## పంప్ హౌస్ నుండి కొల్లకుంటకు
# పైపు లైన్ ఏర్పాటు

**హిందూపురం జూన్ 19సూర్య న్యూస్** స్థానిక శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం పట్టణంలో కరువు నిధులతో పట్టణంలో పలుచోట్ల నీటి ఎద్దడి నివారణ కోసం కొత్త పైప్లైన్ వేయించడం జరుగుతున్నది ఇందులో భాగంగా కొల్లకుంట ప్రాంత ప్రజలు పైప్ లైన్ సౌకర్యం లేక పలు ఇబ్బంది పడుతుండడంతో వెంటనే స్పందించిన మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ స్పందించి క్రొత్త పైపు లైన్ వేయించారు. సదరు పనులను అధికారులు కలిసి పరిశీలించారు నాణ్యత ప్రమాణాలు పాటీంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లికార్జున గౌడ్, ఏ.ఈ. జనార్ధన్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు శివశంకర్, టీడీపీ నాయకులు దుర్గా నవీన్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# కంటి ఆపరేషన్ కు 12ఎంపిక

**చౌడేపల్లి జూన్ 19 సూర్య న్యూస్ :** మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యం.యన్. కంటి ఆసుపత్రి, చెన్నై వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది. మొత్తం పరీక్షించిన కేసులు 35 కేసులకు గాను కంటి ఆపరేషన్ కు 12 మంది ఎంపిక ఆపరేషన్, ఫాలో అప్ మరియు మందులు ఉచితం.కార్యక్రమంలో ఆప్తమాలమిక్ ఆఫీసర్ రహమతుల్లాఖాన్ ,పి.హెచ్.సి సిబ్బంది ,యం.యన్.ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై
# చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

**జగ్గంపేట జూన్ 19సూర్య న్యూస్:** ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్యాసంస్థలు నడుపుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం ఆధ్వర్యంలో ఎస్ ఎల్ వి కళాశాల,విద్యా సంస్థ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది.ధర్నాకు స్పందించిన మండల అధికారి అధికారి ఎంఈఓ ఎస్ ఎల్ వి కళాశాలకు వచ్చి పుస్తకాలను సీజ్ చేయడం జరిగింది. జరిగింది.ఈ సందర్బంగా ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం చవాకుల నరసింహమూర్తి సంయుక్తంగా మాట్లాడుతూ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా కళాశాల ఆవరణలో జీవో నెంబర్ ఒకటి వ్యతిరేకంగా పాఠ్యపుస్తకాలు స్టేషనరీ యూనిఫామ్ వంటి వస్తువులను కళాశాల ఆవరణలో అమ్మకూడదని నిబంధనలు ఉన్న నిబంధనలను పాటించని కళాశాలపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు వివిధ కోర్సులు పేరు చెప్పి అధిక మొత్తంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని ఫీజులు దోపిడీ నరికట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాకినాడ జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై జిల్లా అధికారులు పర్యవేక్షణ చేసి అనుమతులు లేని నిబంధన పాటించను విద్యాసంస్థలపై దరువు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల వద్ద ఎస్ఎఫ్ఐ ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నరసింహమూర్తి మణికంఠ సాయి తదితరులు పాల్గొన్నారు.






# యోగ పై శిక్షణ

**పామిడి జూన్ 19 సూర్య న్యూస్:** పట్టణంలో పంచాయతీ కార్యాలయము ఆవరణములో గురువారం ఎంపీడీవో తేజస్నా పంచాయతీ కార్యదర్శి అశ్వత్థమ నాయుడు ఆధ్వర్యంలో ఈనెల 21వ తారీకు అంతర్జాతీయ యోగా దినోత్సవం ఎలా జరుపుకోవాలి తెలియజేస్తూ యోగ చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం తో పాటు మనిషికి చాలా ప్రశాంతత ఉంటుంది. అందుకోసమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కూడా కార్యక్రమంపై ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ హుండీ లెక్కింపు

**హిందూపురం జూన్ 19సూర్య న్యూస్:** స్థానిక నియోజకవర్గంపరిధి లోని లేపాక్షి మండలకేంద్రం లో ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీ దుర్గా వీరభద్ర స్వామి ఆలయం లో గురువారం ఆలయ చైర్మన్ కరణం రమనందన్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆలయ హుండీ ఆదాయం8, 16,341 రూపాయలు వచ్చినట్టు ఆలయ అధికారులు, కమిటీ చైర్మన్ వెల్లడించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు, ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## చింతమాకులపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులుగా షావలి ఏకగ్రీవం

**చౌడేపల్లి జూన్ 19 సూర్య న్యూస్ :** మండలంలోని 29ఎ చింతమాకులపల్లి గ్రామ పంచాయతీ అధ్యక్షులుగా షావలి ఉపాధ్యక్షులుగా రెడ్డెప్ప రెడ్డి నాయకులు, కార్యకర్తల నడుమ ఏకగ్రీవంగా మండలం అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఎన్నిక కాబడ్డ షావలి మరియు రెడ్డెప్ప రెడ్డి ను దుశ్శాలవతో సత్కరించి అభినందనలు తెలియజేసారు. వీరు ఇరువురు మాట్లాడుతు మా మీద నమ్మకంతో మాకు అప్పగించిన భాద్యతలను శ్రాద్ధశక్తులతో పని చేసి పార్టీకి నాయకులకు మంచిపేరు తెస్తామని తెలియజేసారు.అనంతరం చల్లా రామచంద్రారెడ్డి కి, రమేష్ రెడ్డి కి ప్రత్యేక దన్యవాదాలు తెలియజేసారు.కార్యక్రమములో మండల నాయకులు, 29ఎ చింతమాకులపల్లి పంచాయతీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యోగాంధ్రను జయప్రదం చేయాలి

**:ఎంపీడీవో నగేష్ కుమారి**

**విడవలూరు జూన్ 19 సూర్య న్యూస్:** ఈనెల 21 తారీకున జరుగుతున్న 11వ అంతర్జాతీయ యోగాంధ్రాను జయప్రదం చేయాలని విడవలూరు ఎంపీడీవో నగేష్ కుమారి గురువారం కోరారు.ఈ యోగాంధ్ర దేకు ప్రతి ఒక్క సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శిలు, మండల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## పేదల పట్ల దాతృత్వం చాటుకుంటున్న
# ఈఎంసీ ఫౌండేషన్

**ఉదయగిరి జూన్ 19సూర్య న్యూస్ :** దుత్తలూరు మండల పరిధిలోని ఎద్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు బుచ్చిరెడ్డిపాలెం పట్టణం అంబేద్కర్ నగర్ లో గల ఇమ్మానుయేలు తెలుగు బాప్టిస్ట్ చర్చ్ నందు పేదలకు, వితంతువులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా స్థానిక సంఘ కాపరి డి దేవదానం తెలిపిన సమాచారం మేరకు వెంటనే ఈఎంసీ ఫౌండేషన్ స్పందించి మరోసారి పేదల పట్ల దాతృత్వం చాటుకోవడం జరి గిందని ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ కాపరి డి దేవదానం, బ్రదర్ రవి మరియు సంఘస్తులు పాల్గొన్నారు.




## గువ్వల రమేష్ రెడ్డి చొరవతో...
# పేద కుటుంబానికి నెరవేరిన ఇంటి కల

**చౌడేపల్లి జూన్ 19 సూర్య న్యూస్ :** తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి చొరవతో ఇంటి కల నెరవేరింది. మండలంలోని 29 ఏ చింతమాకుల పల్లి పంచాయతీ బయ్యపల్లికి చెందిన గంగులప్ప కుటుంబం 2 దశాబ్దాలుగా సొంత ఇంటి కోసం కలవరిస్తోంది. అదే గ్రామానికి ఓ కార్యక్రమ నిమిత్తం వెళ్లిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డికి గంగులప్ప కుమారుడు ప్రదీప్ కోడలు హేమలు తమకు రెండు దశాబ్దాలుగా ఇల్లు లేదని పూరిగుడిసెలోనే జీవిస్తున్నామని అనడంతో గుండె చెదిరిన గువ్వల రమేష్ రెడ్డి వెంటనే సంబంధిత అధికారితో సంప్రదింపులు జరిపి వారికి పక్కా ఇల్లు మంజూరయ్యేలా చేశాడు. తాము అడిగిన వెంటనే చిరకాల స్వప్నమైన పక్కా ఇల్లు మంజూరు చేయించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డికి ఆ నిరుపేద కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది .పార్టీలు మారిన పాలకులు మారిన ఇప్పటివరకు ఆ ఇంటికి పక్కా ఇల్లు మంజూరు కాలేదని టిడిపి మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి తర్వాత ఇల్లు మంజూరు చేసినందుకు గ్రామస్తులందరూ నాయకుడంటే ఇలా ఉండాలి అనుకోవడం వినిపించింది.




# కృపానంద వృద్ధాశ్రమంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

**రాహుల్ గాంధీ మంచి విజన్ ఉన్న నాయకుడు ...నిన్నటి త్యాగాలకు వారసుడు రేపటి తరానికి మార్గదర్శకులు ...దేశ ప్రజల తరపున ప్రశ్నించే ఏకైక గొంతుక**

**వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసిన ఏఐసీసీ సభ్యులు కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డీసీసీ అధ్యక్షులు జై లక్ష్మీ నరసింహ యాదవ్**

**కర్నూలు జూన్ 19సూర్య న్యూస్:** పట్టణంలోని జిల్లా ప్రధాన కార్యదర్శి16 వార్డుల ఇన్చార్జి షేక్ రజాక్ వలి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ 55వ పుట్టినరోజు సందర్బంగా కృపానంద వృద్ధాశ్రమంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లక్ష్మీ నరసింహ యాదవ్ పాల్గొని వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు ఈ తెలియజేస్తూ సంబరాలు చేసుకున్నారు లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతు రాహుల్ గాంధీ మంచి విజన్ ఉన్న నాయకుడు,యువతకు ఆదర్శం నిరంతరం దేశ ప్రజా సామ్యాలపై పోరాడుతూనే ఉంటాడు,కాంగ్రెస్ పార్టీ కి ఆశకిరణం,ధృవ తార అని,రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నీ చేసెంతవరకు వై యస్ షర్మిల రెడ్డి నేత్రత్వం లో అహర్నిశలు పనిచేస్తామన్నారు.ఈ దేశంలో అన్ని సామాజిక వర్గాలకు సామాజిక న్యాయం జరగాలని పోరాడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ గారు అని కొనియాడారు దేశంలో పేదరికం రోజుకు రోజుకు పెరిగిపోతుందని ఆ పేదరిక నిర్మూలన జరగాలంటే దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అని అన్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఇలాంటి వృద్ధాశ్రమాలు నడుపుతున్నటు వంటి ఎంతోమంది మానవత్వంతో ట్రస్టులు నడుపుతుంటే వాటికి నిధులు రాకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని ఉదాహరణకు ఆర్డిటి ద్వారా ఎంతోమంది నిరుపేదలకు ఇల్లు లేని వారికి ఇల్లు కట్టిస్తున్నారు వైద్యం అందలేని వారికి వైద్యం అందిస్తున్నారు నిరుపేదలు చదువు లేని వారికి చదువు అందిస్తున్నారు మరి అలాంటి ఆర్డిటి సంస్థలనే నిధులు రాకుండా అడ్డుకుంటున్నారంటే ఇది చాలా బాధాకరమైన విషయం వెంటనే ప్రతి పేదవానికి ఆదుకునేటువంటి ఆర్ డి టి సంస్థకు నిధులు వచ్చే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రజాక్ వల, అసంఘటిత కార్మికుల అధ్యక్షుడు పఠాన్, అబూ ఖాన్, కల్లూరు మండల అధ్యక్షులు చెన్నయ్య, ఓర్వకల్లు మండల అధ్యక్షులు పాణ్యం మండల అధ్యక్షులు నంద్యాల పార్లమెంట్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు జాకీర్ హుస్సేన్ ఓ బి సి సెల్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రమణ, నాగరాజు, నవీను, కాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## గ్రామ పంచాయతీ కార్మికుడు గోపాల్ మృతి

**దేవనకొండ జూన్19సూర్య న్యూస్:** మండల కేంద్రానికి చెందిన హరిజన గోపాల్ (42) గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాడు.అనారోగ్య కారణంగా మృతి



చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న టిడిపి నేతలు బడిగింజల రంగన్న, ఆకుల వీరేష్, మాల బండ్లయ్య, కుక్కల తిమ్మయ్య, సుభాన్, గోవిందు, బంగి రంగన్న మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తోటి కార్మికులు తో కలసి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు.వారు మాట్లాడుతూ ఆకస్మికంగా గ్రామపంచాయతీ కార్మికుడు మృతి చెందడం బాధాకరమని మృతుని కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఏదైనా సహాయం అందించడానికి కృషి చేస్తామన్నారు.

### జీతాలు రావాలంటే...

## సమ్మె చేయాల్సిందే..!

### సత్యసాయి మంచినీటి పథకంలో కార్మికుల ఆవేదన

**తూర్పుగోదావరి/ సీతానగరంజూన్ 19 సూర్య న్యూస్:** సీతానగరం మండలానికి చెందిన పురుషోత్తపట్నం గ్రామంలో కొనసాగుతున్న శ్రీ సత్యసాయి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టులో




పనిచేస్తున్న కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొత్తం ఐదు మండలాలకు చెందిన సుమారు 85 గ్రామాలకు 24 గంటల పాటు త్రాగునీటి సరఫరా చేస్తూ, రాత్రి పగలు తేడా లేకుండా సేవలందిస్తున్న 53 మంది కార్మికులకు గత 18 నెలలుగా జీతాలు అందకుండా పోయాయి.కరోనా మహ మ్మారి సమయంలో కూడా ప్రాణాలపై GAME ప్రమాదం ఉండగా, భయ పడకుండా విధుల్లో పాల్గొన్న వీరికి ఇప్పటికీ జీతాలు, పీఎఫ్, ఈఎస్ఐ వంటి ప్రాథమిక సదుపాయాలూ లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జీతాలు రావాలంటే సమ్మె చేయాల్సిందే అన్న విధంగా యాజమాన్యం వ్యవహరిస్తోందని కార్మికులు ఆరోపిస్తున్నారు. కొన్ని నెలలుగా ధర్నాలు, సమ్మెలు చేసినప్పటికీ యాజమాన్యం అరకొర జీతాలకే పరిమితమవుతోందని వాపోతున్నారు. మరోవైపు ప్రాజెక్టు మెయింటెనెన్స్ పూర్తిగా దెబ్బతినిపోయింది. పంపులు, మోటార్లు పనిచేయకపోవడం, పైపులైన్లకు తుప్పు పట్టడం, లీకులు మొదలైన కారణాలతో నీటి సరఫరాలో అంతరాయాలు తలెత్తుతున్నాయి.ఇదిలా ఉంటే, జీతాలు లేని పరిస్థితుల్లో కార్మికులు తమ పిల్లలను బడుల్లో చేర్పించేందుకు ఫీజులు కట్టలేక మానేసే పరిస్థితి దాపురించిందని వారు వాపోతున్నారు. వెంటనే బకాయి జీతాలు చెల్లించి, వారి సేవలకు న్యాయం చేయాలని సంబంధిత ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, కాంట్రాక్టర్‌పై కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

**దేవనకొండ జూన్ 19 సూర్య న్యూస్:** మండల పరిధిలోని కరివేముల గ్రామం వద్ద రహదారి పై 09-06-25 నాడు సోమవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ



వ్యక్తి కి గాయాలు కాగా దేవనకొండ పోలీసులు వచ్చి అతడిని చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కోలుకోలేక 19 నా గురువారం రోజు మృతి చెందినట్లు స్థానిక పోలీసులు తెలిపారు.మృతుడి పూర్తి వివరాలు తెలియనందువలన ఎవరికైనా తెలిస్తే దేవనకొండ పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారు కోరారు.

## 43వ డివిజన్లో పెంట్ హౌస్ నిర్మాణం

**బిల్డింగ్ ఇన్స్పెక్టర్ కి ప్లానింగ్ సెక్రటరీకి ముందే చెప్పాము**

**విజయవాడ జూన్ 19 సూర్య న్యూస్ :** విజయవాడ భవానిపురం 43వ డివిజన్ లో అక్రమ నిర్మాణం ఇంటి నిర్మాణం పేరుతో ప్లాన్ తీసుకొని కమర్షియల్ గా నిర్మాణం



చేపట్టారు. ప్లాన్ లో పార్కింగ్ ప్రాంతాన్ని చూపిస్తూ ఆ సెల్లార్ ప్రాంతంలో కమర్షియల్ గా షట్టర్లు పెట్టి నిర్మాణం చేపట్టారు. తాజాగా ఈ అక్రమ నిర్మాణానికి పైన పెంట్ హౌస్ నిర్మాణం చేపట్టారు ఈ నిర్మాణాన్ని ప్రశ్నిస్తే బిల్డింగ్ ఇన్స్పెక్టర్,ప్లానింగ్ సెక్రటరీలకు చెప్పి నిర్మాణం చేపట్టామని నిర్మాణదారుడు వాపోతున్న పరిస్థితి. ఇట్టి స్థితిలో టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసిన అక్రమ నిర్మాణం పై చర్యలు చేపట్టకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణం పై విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

### రోడ్డుప్రమాదంలో డీఐపిఆర్ సిబ్బంది...

## బి.నాగరాజు మృతి -కలెక్టర్ సంతాపం

**నంద్యాల జూన్ 19 సూర్య న్యూస్:** మిడుతూరు మండలం రోళ్లపాడు మలుపు వద్ద గురువారం ఉదయం 5-30 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో నంద్యాల జిల్లా



సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయపు ఆఫీస్ సబార్డినేట్ బి. నాగరాజు హఠాన్మరణం చెందారు.ఈ ప్రమాదంపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేసారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున అవసరమైన సహాయం అందించాలని డిపిఆర్ఓ, నందికొట్కూరు తాసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. డిఐపిఆర్ఓ కార్యాలయపు సిబ్బంది కూడా నాగరాజు మృతి పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తమ సంతాపాన్ని తెలిపారు.

# రజకుల పాట్లు...!

**దోబి గాట్లు లేక అవస్థలు పడుతున్న రజకులు**

**రుద్రవరం జూన్ 19 సూర్య న్యూస్:** గ్రామాలలో ప్రతి ఒక్కరు మంచి దుస్తులను ధరించి గౌరవంగా తిరగాలన్న, నడుచుకోవాలన్నా కాస్తో కూస్తో రజకుల కృషి ఎంతో మనకు తెలిసిందే. నాటి నుండి నేటి వరకు గ్రామాలలో కుల వృత్తిగా ఎంచుకున్న రజకులు నేడు ఎన్నో ఇబ్బందులు, అవస్థలు ఎదుర్కొంటున్నారు. నేటికీ అనేక గ్రామాలలో వందలాది రజక కుటుంబాలు గ్రామస్తులకు బట్టలను ఉతికేందుకు దోబీ ఘాట్లు లేక ఎన్నో అవస్థలు పడుతూ వాగులను, వంకలను నమ్ముకొని అక్కడే బట్టలను ఉతికి రహదారుల వెంట,పంట మైదానాలపై ఆరబెట్టుకోవలసిన దుస్థితి నెలకొంది. మండలంలోని మందలూరు, నరసాపురం, చిత్తరేనిపల్లి, ఆలమూరు, రుద్రవరం, కోటకొండ, చిన్నకంబలూరు, పందిర్లపల్లి , పెద్ద కంబలూరు గ్రామాలలో ఎన్నో రజక కుటుంబాలు గ్రామస్తులకు బట్టలను ఉతుకుతూ





జీవనం సాగిస్తున్నారు. కొన్ని ఏళ్లుగా తమకు బట్టలను ఉతికేందుకు దోబీలను ఏర్పాటు చేయాలని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నవించుకున్న ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నారే తప్ప మా గోడును నేటికీ ఏ ఒక్కరూ ఆలకించలేదని రజకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు కుల వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న మాకు బట్టలను ఉతికేందుకు గ్రామాలలో ధోబి ఘాట్లు ఏర్పాటు చేయాలని కోరారు.

## నూతన ఎమ్మార్వో ను కలిసిన టిడిపి నేత

**దేవనకొండ జూన్ 19 సూర్య న్యూస్:** మండల ఎమ్మార్వో గా రామాంజినేయులు నూతన



బాధ్యతలు చేపట్టిన సందర్భంగా టిడిపి సీనియర్ నేత మల్లికార్జున గురువారం కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సకాలంలో వారి సమస్యలు తీర్చే అధికారులను ఎప్పటికీ గుర్తుంచుకుంటారు అని టిడిపి నేత మల్లికార్జున తెలిపారు.

### పురుగుమందు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ న చేసిన

## మండల వ్యవసాయ అధికారి

**సి.బెలగల్ జూన్ 19 సూర్య న్యూస్:** మండల పరిధిలోని ఎరువు,పురుగుమందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి జీ మల్లేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేయడం






జరిగినది. కోత్తకోట గ్రామంలో శ్రీలక్ష్మి పెస్టిసైడ్స్, మణికంఠ ట్రేడర్స్ అదేవిధంగా గుండ్రేవులలోని శ్రీనివాస ట్రేడర్స్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ట్రేడర్స్ తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్స్ పరిశీలించడం జరిగినది. వ్యవసాయ అధికారి డీలర్లతో మాట్లాడుతూ నాణ్యమైన ఎరువు, పురుగు మందులు రైతులకు అందించాలని తెలియజేశారు. అదేవిధంగా నకిలీ పురుగుమందులు ఎవరైనా విక్రయించినట్లయితే వారిపైన చట్ట పరమైన చర్యలు తీసుకోబడును అని తెలియజేశారు .ఎమ్మార్పీ ధరల కన్నా అధికంగా అమ్మినట్లయితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా రైతులు కూడా తప్పనిసరిగా డీలర్ల వద్ద బిల్లు, రసీదులు ఇవ్వాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఎంపిఈఓ వెంకటేశ్వర్లు తో పాటు డీలర్స్ సోదరులు పాల్గొన్నారు.

### గుత్తి బ్యాంకు రూల్స్ కి విరుద్ధంగా ఉన్న ప్రొఫెషనల్ డైరెక్టర్‌ని

## పదవి నుంచి తొలగింపు

**గుత్తి జూన్ 19 సూర్య న్యూస్ :** మండలంలోని కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లో బ్యాంకు రూల్స్ కి విరుద్ధంగా టౌన్ బ్యాంక్ సీఈఓ మరియు ప్రెసిడెంట్ ఎస్ అబ్దుల్ జిలాన్ తన సొంత కుమారుడు ని బ్యాంకు రూల్స్ విరిద్ధంగా ప్రొఫెషనల్ డైరెక్టర్ గా ఎన్నుకొని


The Gooty Co-Operative Town Bank Ltd., No. D. 476
ESTD : 1923
# 8-876, Anantapur Road, GOOTY-515401. Anantapur Dist. (A.P.)
Tel : 08552-252346 Fax : 08552-251846
e-mail : gctbankltd@gmail.com

Date: 17-06-2025

The Divisional Co-op., Officer,
Anantapur.

Sir,

Sub: Your Letter Dated 21-05-2025 & 29-03-2025 representation of Sri Syed Shaiksha vali – Reg.,

Ref: Memo. File No. DLCO-A-CRITOMKSM(MKSM)/2/2025-JA(1)-DLCO-ATP, Dt. 26-04-2025 of The Divisional Co-op., Officer, Anantapur.

I submit that for Above Stated reference letters seeking the reply from this bank regarding the appointment of professional Director Sri S. Khaja Mynuddin without any qualification or Professional experience in regarding to the banking regulations.

I further submitting you my reply explanation for the above reason that the said professional director Sri S. Khaja Mynuddin is a qualifies person but we urgently in need of Property Valuator so that this bank as appointed the above said person as professional director merely.

I submit that after seeing RBI guidelines and Circulars this bank took the action to terminate the above said person as a professional director and the resignation copy as received and same being enclosed for your perusal.

Thanking You Sir,

Yours Faithfully,
For THE GOOTY CO-OP. TOWN BANK LTD.
C.E.O./Secretary

బ్యాంకు ని ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నాడు అని చెప్పి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ షేక్షావలి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి ఫిర్యాదు చేయక వారు వెంటనే స్పందించి బ్యాంకు రూల్స్ కి విరుద్ధంగా ఉన్న ప్రొఫెషనల్ డైరెక్టర్ ఎస్ ఖాజా మైనుద్దీన్ ని ప్రొఫెషనల్ డైరెక్టర్ పదవి నుంచి తొలగించారు. దానితోపాటు టౌన్ బ్యాంకు లో జరుగుతున్న అక్రమాలపై స్పెషల్ ఎక్స్పోర్ట్ టీం ద్వారా విచారణ జరిపి బ్యాంకు ఖాతాదారులకు అన్యాయం జరగకుండా చేయాలని చెప్పి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిని కోరారు.

### మెరుగైన వైద్యం కోసం ఎన్డీఏ కార్యాలయంలో

## ఎల్. ఓ.సీ అందజేత

**కూటమి నేతలతో కలిసి అందించిన ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్**

**విజయవాడ జూన్ 19 సూర్య న్యూస్ :** ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్. ఓ. సీ.( లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాలను భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో పశ్చిమ



ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి అందజేశారు.48 వ డివిజన్ చిట్టినగర్ కు చెందినజీ మధు (33) రోడ్డు ప్రమాదంలో గాయపడి ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు తనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో పశ్చిమ తెలుగు యువత అధ్యక్షులు ఆర్ మాధవ్ ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేశారు.రూ 1 లక్ష 80 వేల ఎల్.ఓ.సీ మంజూరు కావడంతో బాధితుడి సోదరుడు వాసుకు అందజేశారు. త్వరితగతిన ఎల్.ఓ. సీ మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఎన్డీఏ కూటమి నేతలు తిరుపతి అనూష, దేవిన హరిప్రసాద్, పగడాల కృష్ణ, వై విశ్వేశ్వరరావు,గన్నవరపు శ్రీనివాస్ , మంగళపురి మహేష్, పోలవరపు దుర్గారావు, అలీ, సప్పా శ్రీనివాస్, దొడ్ల రాజా, తదితరులు పాల్గొన్నారు.

### ఆలూరు నియోజకవర్గంలో టీడీపీనీ...

## బలమైన పార్టీగా చేసి చూపిస్తా...!

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ ఆదేశిస్తే**

**నియోజకవర్గంలోని ఎంపీపీలను,జడ్పిటిసి లను ఏకతాటిపై తీసుకొస్తా**

**దేగులపాడు సర్పంచ్ నీలకంఠ**

**ఏపీ స్టేట్ బ్యూరో జూన్ 19 సూర్య న్యూస్ :** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీని బలమైన పార్టీగా చేసి చూపిస్తానని దేగులహాల్ సర్పంచ్ నీలకంఠ



గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్ లు ఆదేశిస్తే ఆలూరు తాలూకాలోని ఆరు మండలాల్లో ఉన్న ఎంపీపీ లను,జడ్పిటిసి లను టీడీపీ పార్టీలోకి తీసుకువస్తానని, దేగులపాడు సర్పంచ్ నీలకంఠ సంచలన వ్యాఖ్యలు చేశారు.ఆలూరు నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధిలో వెనుకబడిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందనుకుంటే, మండలాల్లో ఎంపీపీలు, జడ్పీటీసీలుగా వైసీపీ నేతలు ఉండడంతో, వారు అభివృద్ధికి అడ్డుపడుతూ ఎక్కడ వేసిన కుంపటి అక్కడే అన్న చందంగా పరిస్థితులు తయారవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి అడుగులు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అయితే ఆలూరు నియోజకవర్గంలో నియోజకవర్గంపై పట్టు సాధించడం కోసం, సమయం వృధా అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ తనను ఆదేశిస్తే ఆరు మంది జడ్పిటిసి లను, ఎంపీపీ లను తెలుగుదేశం పార్టీలోకి తీసుకొస్తానని తెలియజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుట్రలు,కుతంత్రాలు చేసిన కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధిని ఆపలేరన్నారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి డిబిడి ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో డబ్బును జమ చేయడం జరిగిందన్నారు. ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్ తోనే సాధ్యమవుతుందన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన ఎస్సై రాము

**ఆత్రేయపురం జూన్ 19సూర్య న్యూస్:** మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై పోలీసులు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేసి, జరిమానాలు విధిస్తున్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం లొల్లలాకుల వద్ద గురువారం ఎస్సై రాము వారి సిబ్బందితో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై రాము మాట్లాడుతూ, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి చలానా విధించడం జరిగిందన్నారు. అనంతరం వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించామన్నారు.వాహనం నడిపే ప్రతి ఒక్కరు, డ్రైవింగ్





లైసెన్స్, తలకు హెల్మెట్ ఉండాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే, బలమైన గాయం తలకు తగిలి ప్రాణాలు పోయే ప్రమాదం ఉందన్నారు. అలాంటిది జరిగితే, కుటుంబంలో పెద్దదిక్కైనా వారు కోల్పోయి ఆ కుటుంబం తల్లితండ్రులు భార్య పిల్లలతో సహా రోడ్డున పడి కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.ప్రతి వాహనదారుడు అవగాహన తెలుసుకొని తలకు హెల్మెట్ ధరించి ఇంటికి సురక్షితంగా చేరుకోవాలని కోరారు.

సూర్య
శుక్రవారం 20 జూన్, 2025

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

:ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**నందికొట్కూరు జూన్ 19 సూర్య న్యూస్:** యోగాతో మానసిక ఒత్తిడి తగ్గి ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పేర్కొన్నారు.



ఆయన మాట్లాడుతూ యోగాతో మానసిక ఉల్లాసం లభిస్తుందని తెలిపారు.యోగాంధ్ర కార్యక్రమాలలో పాల్గొని అలాగే 21 న విశాఖపట్నంలో జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు నేలేకొల్పే విధంగా జరిగే యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు అధికంగా పాల్గొని విజయవంతం చేయాలని నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య పిలుపునిచ్చారు.

# ఏడు డ్రెడ్డింగ్ బోట్స్‌ను సీజ్

**తాళ్లపూడి జూన్ 19 సూర్య న్యూస్ :** డిసిల్టేషన్ పాయింట్ వద్ద ఏడు డ్రెడ్డింగ్ బోట్స్ ను సీజ్ చేసినట్లు మండల తహసిల్దార్ లక్ష్మీ లావణ్య తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా



తాళ్లపూడి మండలం తాళ్లపూడి గ్రామంలో డిసిల్టేషన్ పాయింట్ వద్ద అక్రమంగా డ్రెడ్డింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న బోట్స్ ను ఇరిగేషన్ టాస్క్ ఫోర్స్ సహకారంతో సీజ్ చేయడం జరిగిందని అన్నారు.జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశాలు మేరకు జిల్లాలో ప్రస్తుతం ఇసుక త్రవ్వకాల కార్యకలాపాలు పై నిషేధం అమలు అని తెలిపారు.అనధికారికంగా డ్రెడ్డింగ్ నిర్వహిస్తున్న బోట్స్ మ్యాన్ సొసైటీ సభ్యులు ఈ దాడుల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైన్స్ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి, తహసిల్దార్ లక్ష్మీ లావణ్య, ఎస్. ఐ. ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

## బూచవరం లో ఉన్న నిషేదిత భూముల

# జాబితా నుండి తొలగించాలి

ఆర్డీఓకి వినతి పత్రం అందజేసిన వైఎస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

**ఎన్టీఆర్ బ్యూరో జూన్ 19 సూర్య న్యూస్:** జగ్గయ్యపేట మండల పరిధిలో ని గండ్రాయి గ్రామం పరిధిలో బూచవరం లో నిషేదిత భూముల జాబితా నుండి తప్పించి గ్రామానికి




చెందిన షెడ్యూల్ కులస్థులము (ఎస్.సి.) వారికి 2004 జులై మాసములో ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా భూమి కొనుగోలు పథకము నందు బూచవరంలో సర్వే నెం.5,7, 148/4 లో య.100.00 భూమిని 200 మందికి గాను ఒక్కొక్కరికి 0.50 సెంట్లు చొప్పున పొంది ఉన్నారు, ఆ భూమిని పొందిన నాటి నుండి శిస్తు కడుతూ ఆ భూమిని నేటి వరకు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు, ఆ భూమిని పొందిన నాటి నుండి 1బి మరియు ఇ.సి.లు పొందుచూ వారి వ్యక్తిగత అవసరములు లేక పంట పెట్టుబడులు నిమిత్తం క్రాప్ లోనులు కూడా పొందియున్నారు.కానీ 2023 వ సంవత్సరములో జరిగిన భూముల రీ సర్వే లో బూచవరం నందు వారికి ఇచ్చిన, వారి సాగుచేస్తూ బ్రతుకుతున్న ఆ భూమిని నిషేదిత భూముల జాబిత (22ఎ) లో చేర్చటం జరిగినది. దాని వలన వారు చాలా నష్టపోతున్నాము. మరియు ఆ భూమికి సంబందించిన 1బి మరియు ఇసి లను పొందలేక పోతున్నారు. నిరుపేదలైన రైతులకు తీవ్రంగా నష్టపోవటమే కాక ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వబోతున్న "అన్నదాత సుఖీభవ" పథకమునకు వారు అనర్హులముగా ఉండి ఉన్నారు. అలా ఎందుకు జరిగింది అని ఆరాతీయగా ఆ భూములు ప్రభుత్వ భూములుగా ఆన్లైన్ నందు చూపిస్తున్నది. గడిచిన కాలము నుండి నేటి వరకు ఆ భూములను సాగుచేస్తూ జీవనం సాగిస్తున్న వారికి తిరిగి ఆ భూములను ఇప్పించి వాటిని నిషేదిత భూముల జాబితా నుండి తప్పించి పేద రైతులకు న్యాయం చేస్తారని అలాగే "అన్నదాత సుఖీభవ పథకమునకు అర్హులుగా గుర్తిస్తారని మీకు విన్నవిస్తూ, పైన తెలిపిన విషయాన్ని విచారించి వారికి న్యాయం చేయవలసినదిగా కోరడం జరిగింది. వారితో పాటు రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ, జడ్పిటిసి సభ్యులు గాదెల బాబు, జిల్లా పంచాయతీ రాజ్ విభాగ అధ్యక్షులు కొమ్మినేని రవిశంకర్, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు బైరబోయిన బాబు, నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కేసరి లోకేష్,, మండల ఉపాధ్యక్షులు బండి రాజు, కిలారి హనుమయ్య, మాజీ ఎంపీటీసీ దేవినేని నాగేశ్వరరావు, పట్టణ యువజన ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్ రెవిన్యూ అధికారి కి అర్జీ అందజేశారు.

## రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుని

# పరామర్శించిన ఆళ్ళ

**విజయవాడ జూన్ 19 సూర్య న్యూస్ :** విశాఖ జిల్లా రాజకీయ, కార్మిక, సామాజిక రంగాలలో విశిష్ట సేవలందించిన మాజీ టీడీపీ ఎమ్మెల్యే,యాదవ సంక్షేమ సంఘం నేత,



శ్రమశక్తి అవార్డు గ్రహీత కీర్తిశేషులు శ్రీ పల్లా సింహాచలం మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ... విశాఖపట్నం సీతం పేట లోని వారి నివాసానికి ఈ రోజు ఉదయం సాగు నీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు చేరుకుని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన కుమారులు రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావుని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఇదే విషయమై గురువారం సాయంత్రం రంగన్నగూడెం నుండి ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే టీడీపీ కార్మిక నేత పల్లా సింహాచలం మృతి రాష్ట్ర కార్మిక రంగానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు సుజి కృష్ణారావు, మాజీ శాసన సభ్యులు పీలా గోవింద సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే స్థానికఎన్నికలలో వైసిపి పార్టీని భూస్థాపితం చేస్తాం

కష్టపడ్డ,ధైర్యవంతుడికి, సామాన్యుడికి పదవులు ఇస్తాం: ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు జూన్ 19 సూర్య న్యూస్ :** పట్టణం లోని పరిటాల కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత కమిటీల నిర్మాణం మరియు ఎన్నిక కార్యక్రమంలో పాల్గొన్న గుంతకల్లు శాసనసభ్యులు మరియు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరిని కలుపుకొని పోయే గుణం, పార్టీ కోసం ప్రజల కోసం తెగించే దమ్ము ధైర్యం ఉన్న వారు ముందుకు వచ్చి కమిటీ అధ్యక్షులుగా సభ్యులుగా పేర్లు ఇవ్వండి. కష్టపడి పార్టీ కోసం పని చేసిన వారిని ఎన్నికలలో నిలబెట్టి వారిని గెలిపించుకుని బాధ్యత నాది. మండల కన్వీనర్ ,పట్టణ అధ్యక్షులు,బూత్ ఇంచార్జ్ ,యూనిట్ ఇన్చార్జ్, క్లస్టర్ ఇంచార్జ్ ,కుటుంబసధికార సారథి మరియు వివిధ వర్గాల, కమిటీల అతి పెద్ద తెలుగుదేశం పార్టీ కుటుంబం మనదే. దేశంలోనే కోటిన్నరకు పైగా సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. నాడు టికెట్టు ఇచ్చిన 30 రోజుల్లోనే నన్ను గెలిపించి ఎమ్మెల్యేగా నిలబెట్టిన మీ అందరి రుణం గుంతకల్లు అభివృద్ధి, స్థానిక ఎన్నికలలో కష్టపడిన వారికి పదవులు ఇచ్చి తప్పకుండా మీ రుణం తీర్చుకుంటాను.ప్రజాస్వామ్య పరిపాలన అందిస్తున్న మన కూటమి ప్రభుత్వంలో హక్కులకై పోరాటం కోసం ఎమ్మార్వో ఆఫీస్, మున్సిపల్ ఆఫీస్, ఎంపీడీవో ఆఫీస్ మెట్లు ఎక్కండి తప్ప, పోలీస్ స్టేషన్ మెట్లు



ఎక్కకూడదు అనేది నా నిర్ణయం నా అభిప్రాయం.ఆనాడు వైసిపి ప్రభుత్వంలో మన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై అనేక విధాలుగా కేసులు పెట్టి హింసించారు. ఆ వైసిపి నాయకులకు చెబుతున్నాను మీ విధంగా మేము గాని చేస్తే వైసిపి పార్టీ భూస్థాపితం అయిపోతుంది.తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులంతా కలిసి మీ అండతో కచ్చితంగా ఈ గుంతకల్లు నియోజకవర్గంలో స్థానిక ఎన్నికలలో అన్ని స్థానాలలో మెజారిటీ సాధించి, గెలుపొంది వైసీపీ పార్టీని భూస్థాపితం చేసేద్దాం. అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్లు మరియు కే.తిమ్మాయి చౌదరి ,స్టేట్ సెక్రటరీ మరియు గుంతకల్లు



నియోజకవర్గ అబ్జర్వర్ టి.తులసి రెడ్డి, స్టేట్ సెక్రటరీ ఎలక్షన్ అబ్జర్వర్ పర్వీన్ భాను ,స్టేట్ మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఎలక్షన్ అబ్జర్వర్ పర్వతనేని శ్రీధర్ బాబు, అనంతపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి మరియు గుంతకల్లు రూరల్ కు అబ్జర్వర్ ,ఆవుల కృష్ణయ్య , ఆంధ్రప్రదేశ్ కురుబ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మెంబర్ మరియు గుంతకల్లు టౌన్ అబ్జర్వర్ పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# తిరుమలగిరిలో యోగాంధ్ర

**జగ్గయ్యపేట జూన్ 19 సూర్య న్యూస్:** మండలంలోని తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో



గురువారం యోగాంధ్ర కార్యక్రమం అసిస్టెంట్ కమీషనర్ నూతక్కి వెంకట సాంబశివరావు పర్యవేక్షణ లో నిర్వహించారు. నందిగామ వాస్తవ్యులు యోగా గురువు సంగేపు సుబ్బారావు గురూజీ ఉదయం 7 గంటలు నుండి యోగంధ్రా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ కొమరగిరి భరద్వాజ్, మాజీ చైర్మన్ దర్శి విజయ నరసింహారావు మరియు ఆలయ సిబ్బంది,భక్తులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చాగల్లు లైన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

**కొవ్వూరు /చాగల్లు జూన్ 19 సూర్య న్యూస్ :** కొవ్వూరు అసెంబ్లీ పరిధిలో ఉన్న చాగల్లు నెలటూరు లైన్స్ క్లబ్ 2025- 26 సంవత్సరానికి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక





చేయబడింది క్లబ్ అడ్మిన్ పిచ్చికల వెంకట సత్యనారాయణ గురువారం తెలిపిన వివరాలు ప్రకారం క్లబ్ అధ్యక్షులుగా పల్లి వెంకటరామారావు కార్యదర్శిగా కంటిపూడి రాంప్రసాద్ కోశాధికారిగా కోట నాగేశ్వరరావు ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ గా నల్లూరి అప్పారావుసెకండ్ వైస్ ప్రెసిడెంట్ గా ఆళ్ళ సత్యనారాయణ ఎల్ సి ఐ ఎఫ్ కో ఆర్డి నేటర్ గా కరుటూరి సతీష్ నలుగురు డైరెక్టర్లు తదితర కార్యవర్గా న్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజన్ సెవెన్ జోన్ 1 చైర్మన్ కోడి నాగేశ్వరరావు(%ణ%) లయన్స్ సభ్యులు,గ్రంధి రాంబాబు,కోడి శ్రీనివాసరావు, వెంకట్రావు, దొడ్డా డాక్టర్ సాంబశివరావు, కొడవటి కాశీ, విశ్వేశ్వరరావు, కోడూరు రామకృష్ణ, కట్టుది కరటూరి సతీష్, కోడూరి ప్రసాద్, రాయపాటి సుబ్బారావు,కె.సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్వామి వారికి

# పులి వాహనం

**విడవలూరు జూన్ 19 సూర్య న్యూస్:** మండలం లో రామతీర్థం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి స్వామి అమ్మవార్లకు పులి వాహన సేవ ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి మల్లికార్జున్ రెడ్డి చెప్పారు. ఈ ఉత్సవానికి రామచర్థం గ్రామానికి చెందిన దేవి శెట్టి కృష్ణయ్య మరియు బలిజ సంఘం వారు ఉభయ కర్తల గా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని వారి కృప కటాక్షములు పొందాలని ఆయన ఆకాంక్షించారు.

# ముగ్గురు పిల్లలతో బడి

**రుద్రవరం జూన్ 19 సూర్య న్యూస్:** మండల పరిధిలోని పందిర్లపల్లి లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో గురువారం ముగ్గురు పిల్లలతో బడిని నిర్వహించారు. గ్రామం లో కొన్ని



సంవత్సరాలుగా ప్రాథమిక పాఠశాల కొనసాగుతుంది. ప్రస్తుతం ఈ ఏడాది బడిలో కేవలం 6 గురు విద్యార్థులు మాత్రమే బడిలో చేరారు. రోజురోజుకు ముగ్గురు పిల్లలకే బడి పరిమితమైంది. సంబంధిత అధికారులు చొరవ చూపి గ్రామంలోని పాఠశాలకు పేద విద్యార్థులను చేర్పించి అక్షరాస్యతను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఇచ్చిన మాట నెరవేర్చే...

# ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

టీడీపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి

**పులివెందుల టౌన్ జూన్ 19 సూర్య న్యూస్:** ఇచ్చిన మాట నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని పులివెందుల నియోజకవర్గ టీడీపి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్సీ బీటెక్



రవి అన్నారు. గురువారం టీడీపి కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ లో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పథకాలను కూటమి ప్రభుత్వం ఇస్తున్నదని అందులో ముఖ్యమైన పథకం తల్లికి వందనం 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం నిధులు మంజూరు చేసామని, తల్లుల ఖాతాలో 8745 కోట్ల రూపాయలు జమ చేశారని ఇచ్చిన మాటను నెరవేర్చు ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మంచి జరుగుతోందని అన్నారు. నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకులు, ప్రజల నుంచి సమస్యలు తెలుసుకున్న బీటెక్ రవి వాటిని పరిష్కరిస్తానని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐక్య శెట్టి బలి సంఘం ఆధ్వర్యంలో ఆర్దిక సహాయం అందించుట

**చాగల్లు జూన్ 19 సూర్య న్యూస్ :** మండలంలోని చాగల్లు గ్రామానికి చెందిన శెట్టి బలిజ సంఘం ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా రావిపాడు కి చెందినశెట్టి బలిజ సంఘనికి చెందిన కదలి




రాంబాబు అనే యువకుడు దుబాయిలో అనారోగ్యం పాలయ్యారు.ఈ సందర్భంగా యూఏఈ ఐక్య శెట్టి సంఘం రాంబాబును స్వగ్రామం పంపించారు. రాంబాబు వైద్యం ఖర్చుల నిమిత్తం ఐక్య శెట్టిబలి సంఘం ఆధ్వర్యంలో రూ.50000 సేకరించారు ఆ సొమ్మును గురువారం ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కుమారుడు వెంకట్ ఆ ప్రాంతంలోని శెట్టిబలిజ సంఘం పెద్దల చేతులమీదుగా రావిపాడులోని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు యూఏఈ ఐక్య శెట్టిబలిజ సంఘం సభ్యులు రాంబాబును స్వగ్రామానికి పంపించడానికి వైద్య ఖర్చులకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు నాయకులు పాల్గొన్నారు.


# వ్యక్తిని సమున్నతంగా మార్చే శక్తి యోగాకు ఉన్నది

నగరపాలక సహాయ కమిషనర్ కె. వి. సతీశ్ కుమార్ రెడ్డి

**కర్నూలు జూన్19సూర్య న్యూస్:**





వ్యక్తి సర్వతోముఖాభివృద్ధికి యోగ ఎంతగానో తోడ్పడుతుందని, ప్రతి వ్యక్తిలో నిద్రాణమైఉన్న శక్తులను మేల్కొల్పి, తనను తానుగా నిరూపించుకునే విధంగా ముందుకు తీసుకుపోగల శక్తి యోగాకు ఉన్నదని, అందుకే ప్రపంచ దేశాల మేధావులందరు కూడా యోగాను అభ్యాసం చేస్తున్నారని, యోగపై అనేక పరిశోధనలు కూడా జరుగుతున్నాయని, నగరపాలక సహాయ కమిషనర్ కె.వి. సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బి.తాండ్రపాడు నందున్న ది క్రెడో పాఠశాల నందు ఏర్పాటుచేసిన సామూహిక యోగాసనాల కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవ స్థానములు ఆధ్వర్యంలో ప్రతి జిల్లా కేంద్రంలో సామూహిక యోగా కార్యక్రమాలను ఏర్పాటు నిర్వహిస్తున్నదని, కర్నూలునందు ది క్రెడో పాఠశాల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ది క్రెడో పాఠశాల కరస్పాండెంట్ శ్రావ్య కార్తీక్, లలితా పీఠం పీఠాధిపతులు మేడా సుబ్రహ్మణ్యం స్వామి, యోగా మాస్టర్ అనంత అనిల్ కుమార్, ధార్మిక ప్రవచకులు జి. బలరామాచార్య, వెల్దుర్ది హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపకులు రామాంజనేయులు స్వామి, లక్ష్మి రెడ్డి, పాఠశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. యోగా మాస్టర్ అనంత అనిల్ విద్యార్థులందరితో సూర్య నమస్కారాలు తదితర యోగాసనాలు అభ్యాసం చేయించారు.

# సమయ పాలన పాటించని ఆర్.టి.సి లాంగ్ టూర్ బస్సులు

## డ్రైవర్ సలహాలను పట్టించుకోని ఆర్.టి.సి అధికారులు ...ప్రమాదాలు జరిగితే భాద్యత ఎవ్వరిది

**ఎన్టీఆర్ బ్యూరో జూన్ 19సూర్య న్యూస్:** జిల్లా లోని జగ్గయ్యపేట ఏపి.యస్.ఆర్.టి.సి డిపో నుండి దూర ప్రాంతాల ప్రజలను గమ్య స్థానం చేరుస్తుంది.ఈ డిపోలోకి వేరే డిపో బస్సులు రావని,సర్వీస్ పూర్తి అయి మరమ్మతులలో ఉన్న బస్సులను తిప్పుతున్నారని,సమయ పాలన సైతం పాటించడం లేదనే వాదనలు ప్రయాణీకుల నుంచి బలమైన వాదనలు వినిపిస్తున్నాయి.ప్రతి రోజు ఉదయం 7:15 నిమిషాలకు ఏపి16జెడ్720 కి చెందిన ఆర్.టి.సి బస్సు కాకినాడ కి బయలు దేరాల్సి ఉండగా,బస్సు కండీషన్ సరిగా లేదని,ప్రమాదం జరిగితే ప్రయాణీకుల పరిస్థితి, డ్రైవర్ కుటుంబ పరిస్థితి రోడ్డున పడతాయని గత కొన్ని నెలలుగా అధికారులకు రూట్ డ్రైవర్ చెప్పుతున్నాడని,అయిన అధికారులు పట్టించుకోవడం లేదనే వాదనలు కొంతమంది ప్రయాణీకుల నుండి వినిపిస్తున్నాయి గురువారం యధ్ధావిదిగా సమయానికంటే ముందే డ్రైవర్ డిపోలోకి వచ్చిన మరమ్మతులున్న బస్సుని తీసుకెళ్ళమని అధికారుల వాదించడం,ఆ బస్సు మొండికి వేయడంతో మరో మర మ్మతులకు గురై పల్లె వెలుగుకు వాడుకుంటున్న ఆర్.టి.సి




బస్సు ఏపి16జెడ్0449 ని కాకినాడ లాంటి సుదూర ప్రాంతానికి డ్రైవర్ ని బలవంతంగా,బస్సు నిర్ణయించిన సమయాన్ని కంటే గంట ఆలస్యంగా జగ్గయ్యపేట బస్టాండ్ లోకి రావడం జరిగింది.ఈ విషయాన్ని కొందరు ప్రయా ణికులు ఆర్.టి.సి డిపో మేనేజర్ దృష్టికి తీసుకొని రావడం జరిగింది.జగ్గయ్యపేట ఆర్.టి.సి డిపోలో అసలు ఏమి జరుగుతుందని కొందరితో విశ్లేసిస్తే అధికారులు మాత్రం ఎవ్వరి ఇష్టం వచ్చినట్లు గా వ్యవహరిస్తున్నారని, డ్రైవర్ల మాటను అధికారులు పెడచెవిన పెడుతున్నారని, సీరియల్ ప్రకారం కాకుండా వారి డ్యూటీ చాట్లో అధికారులు కొందరు వ్యక్తులు చెప్పినట్లు డ్యూటీలను నిర్ణయిస్తున్నారని, బస్సుల సమయ పాలన పాటించడం లేదని, నిర్ణీత సమయం పూర్తి చేసుకున్న మరియు మరమ్మతులకు గురైన బస్సులను ఇష్టం వచ్చినట్లు కేటాయిస్తున్నారని వాదనలు బలంగా ప్రజల నుండి వినిపిస్తున్నాయి.దీనిని రాష్ట్ర,జిల్లా అధికారులు సకాలంలో స్పందించి పరిష్కరించకపోతే డిపోలో మరమ్మతులకు గురైన బస్సులను నడపడం మూలానా పలు సంఘటనలు జరిగే ప్రమాదం పొంచి ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు.వెంటనే డిపోలోని సమస్యలను పరిష్కరిం చాలని కొంతమంది ప్రయాణీకులు ప్రభుత్వాని కోరుతున్నారు.

# 15 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత

**మణుగూరు జూన్ 19 సూర్య న్యూస్:** అక్రమంగా నిల్వఉంచిన 15 క్వింటాల రేషన్ బియ్యాన్ని డిటి సివిల్ సప్లై అధికారి గుంటి శివకుమార్ సీజ్ చేశారు. గురువారం



నమ్మదగిన సమాచారం మేరకు మండలంలోని వాగుమల్లారం గ్రామంలోని పోతుల వెంకట్ (36) నివాసంలో తనిఖీ చేయగా 15 క్వింటాల పిడిఎస్ బియ్యం నిల్వ ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచిన వెంకట్ పై 6ఏ కేసు నమోదు చేశామని డిటి సివిల్ సప్లై అధికారి శివకుమార్ మీడియాకు తెలిపారు. పట్టుకున్న 30 ప్లాస్టిక్ బస్తాల రేషన్ బియ్యాన్ని సంతోష నగర్ లోని రేషన్ షాపు తరలించారు.

## జూన్ 21 న జరిగే యోగాంధ్ర కార్యక్రమాన్ని
# విజయవంతం చేయండి

**: ఎమ్మార్వో ఎస్.రమాదేవి**

**గుంతకల్లు జూన్ 19 సూర్య న్యూస్ :** పట్టణంలోని రైల్వే గ్రౌండ్ లో ఉదయం 6:30 నుంచి 7:30 గంటల వరకు ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని యోగా




కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు గుంతకల్లు తాసిల్దార్ ఎస్.రమాదేవి పిలుపు నిచ్చారు. రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన యోగాంధ్ర 2025 కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే అపూర్వ ఘట్టంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నట్లు గుంతకల్లు ఎమ్మార్వో ఎస్.రమాదేవి విలేకరు సమావేశంలో మాట్లాడుతూ 21 వ తేదీన అనగా రేపు యోగాంధ్ర 2025 కార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్రమోదీ సమక్షంలో జరగనున్న యోగాంధ్ర వేడుకలకు సంబంధించి గుంతక్లలు పట్టణ నియోజకవర్గం మరియు మండల ప్రజలకు ప్రభుత్వం పెట్టు కున్న భారీ లక్ష్యానికి అనుగుణంగా అంతర్జాతీయ యోగా దినోత్సవన్నీ గుంతకల్లు పట్టణంలోని రైల్వే గ్రౌండ్ మైదానంలో జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం దే రోజున ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ నిధులు
# విడుదల చేయాలి

**ఎస్ఎఫ్ఐ గిరిజన సంఘం కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ వీర బ్రహ్మాచారికి వినతిపత్రం అందజేత**

**తక్షణమే పెండింగ్ నిధులు విడుదల చేయకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తాం**

**మహబూబాబాద్ జూన్ 19 సూర్య న్యూస్:** జిల్లా వ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ స్కీం కింద



పెండింగ్లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ గిరిజన సంఘం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్, పట్ల మధు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్ తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ వీర బ్రహ్మాచారికి అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు పెండింగ్లో ఉండడం వల్ల ఎస్సీ ఎస్టీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చాలా ప్రైవేట్ పాఠశాలల్లో నిధులు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులను ఇబ్బందులకు గురి చేసే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పెండింగ్ నిధులను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రోజుల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న, ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి, జ్యోతి, బస్సు కెవిపిఎస్ జిల్లా నాయకులు పందుల మహేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్, దిలీప్, మహేష్, వినయ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## బండి రామకృష్ణ ఉమ్మడి కృష్ణ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ గా నియామకం




**గన్నవరం జూన్ 19 సూర్య న్యూస్ :** మచిలీపట్నం లోని సత్య కన్వెన్షన్ హాల్ లో పదవి బాద్యత స్వీకార మహొత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, బాపులపాడు మండల జనసేన పార్టీ అధ్యక్షులు వడ్డి శివ నాగేశ్వరావు, పాల్గొన్నారు. D.C.M.S ఉమ్మడి కృష్ణ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణకి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## శ్రీ మఠంలో బంగారు పల్లకిలో మృత్తిక బృందావనం ఊరేగింపు

**మంత్రాలయం జూన్ 19 సూర్య న్యూస్ :** ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో గురువారం శ్రీ రాఘవేంద్ర స్వామి మృతిక బృందావణాన్ని



బంగారు పల్లకిలో అధిష్టించి శ్రీ మఠం ప్రాకారంలో ఆశేష భక్త జనుల మధ్య భాజా భజంత్రీలు నడుమ శ్రీ రాఘవేంద్ర స్వామి ని స్మరిస్తూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం బంగారు పల్లకి సేవా కర్తలకు పేరు గోత్ర నామాలపై సంకల్పం చేసి పూజలు నిర్వహించారు. శ్రీ మఠం అర్చ కులు సేవా కర్తలకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరికి ప్రత్యేక దర్శనం కల్పించారు.

## ఎంఈఓ అవినీతి అక్రమాలపై జిల్లా కలెక్టర్
# సమగ్ర విచారణ చేపట్టాలి

**ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్**

**పులివెందుల టౌన్ జూన్ 19సూర్య న్యూస్:** పులివెందుల ఎంఈఓ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల కు వత్తాసు పలుకుతున్నారని ఏఐఎస్ఎ కడప జిల్లా కన్వీనర్ దినేష్ కుమార్



అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీచర్ ల బదిలీ సందర్భం లో, ఇన్కమ్ టాక్స్ ఫైల్స్ చేసేటప్పుడు ఉపాధ్యాయుల ను బెదిరింపులకు గురిచేసి వారి వద్ద నుంచి బలవంతం గా వసూలు చేసినట్లు మండలం లో కొందరు ఉపాధ్యాయులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారని అన్నారు. అదే విధంగా పులివెందుల పట్టణంలో కనీస మౌలిక వసతులు లేకపోయినప్పటికీ పులివెందుల పట్టణం లో ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల వద్ద నుండి ఆదర్శ పాఠశాల, నాగార్జున పాఠశాల, విద్యాధరి, భాష్యం, జీవనజ్యోతి, స్వామి వివేకానంద, వికాస్ మొదలైన పాఠశాలల నుండి ఎంఈఓ పెద్ద మొత్తంలో ముడుపులు అందుకుని వారికి అనుకూలంగా మాట్లాడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే విద్యా హక్కు చట్టాన్ని ఎంఈఓ కాల రాస్తున్నారన్నారు. పులివెందుల మండల పరిధిలో నాడు నేడు పాఠశాలలో అధిక మోతాదులో అవినీతి అక్రమాలు జరిగాయని గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు బహిరంగంగానే చెవులు కోరుకొంటున్నారు. కావున వీటన్నిటి పైన జిల్లా కలెక్టర్ స్పందించి పులివెందుల ఎంఈఓ పై కమిటీ వేసి సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను బహిరంగ ప్రపంచానికి తెలియపరచాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఏఐఎస్ఎ కడప జిల్లాకమిటీ గా తెలియజేస్తున్నాము. లేకపోతే భవిష్యత్తులో ఎంఈఓ అవినీతి అక్రమాలపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో
# నోడల్ ఆఫీసర్ తనిఖీలు

**జగ్గయ్యపేట జూన్19 సూర్య న్యూస్:** దేవాదాయ ధర్మదాయ శాఖ ప్రధాన కార్యాలయం జాయింట్ కమీషనర్ ఎస్టేట్స్ నోడల్ ఆఫీసర్ భ్రమరాంబ వివిధ దేవాలయాల తనిఖీల్లో



భాగంగా గురువారం పెను గంచి ప్రోలు శ్రీతిరుపతమ్మ అమ్మవారి దేవస్థానాన్ని పరిశీలించారు. ప్రసాదాల నాణ్యత ,పచారీ సరుకుల నాణ్యత,సి సి కెమెరాలు పనితీరు ,శానిటేషన్ మరియు అన్నదానం విభాగములు పరిశీలించారు. అనంతరం అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేసారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కిషోర్ కుమార్,ధర్మకర్తల మండలి సభ్యులు బి శ్రీనివాసరావు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# ఆక్రమణలే ఆధ్యాత్మికతకు అడ్డంకి

**:ఈవో వి. కె. శీనానాయక్**

**విజయవాడ జూన్ 19సూర్య న్యూస్:** ఆధ్యాత్మిక కేంద్రమైన ఇంద్రకీలాద్రి ప్రాంతంలో ఆక్రమణలు ఆధ్యాత్మిక వాతావరణంను దెబ్బతీసి, ఆధ్యాత్మికతకు అడ్డంకి గా ఉన్నాయని,






వాటిని ఎప్పటికప్పుడు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి తొలగిస్తేనే మంచిదని దేవస్థానం ఈవో వి. కె. శీనానాయక్ అన్నారు.దుర్గాఘాట్ నుండి కేశ ఖండన శాల వైపు రావడానికి జాతీయ రహదారి దాటకుండా నిర్మించిన అండర్ పాస్ దారిలో హాకర్లు ఆక్రమించుకుని భక్తులకు దారి లేకుండా చేసిన విషయం గమనించి, ఒక గంటలో పరిస్థితి మార్పు రావాలని శీనా నాయక్ సిబ్బందిని ఆదేశించారు.ఈవో ఆదేశాలు ప్రకారం దేవస్థానం సిబ్బంది ఆక్రమణలు తొలగించిభక్తులు నడవటానికి మార్గం ఏర్పాటు చేశారు. వెంటనే రంగంలోకి దిగి భక్తులకు ఇబ్బంది లేకుండా చేసిన సిబ్బందిని ఈవో అభినందించారు.

## టీడీపి జెండాల కేసులోని ఆరుగురికి
# కర్నూలులో వైద్య పరీక్షలు


**పులివెందుల టౌన్ జూన్ 19సూర్య న్యూస్:** గత నెల 28వ తేదీన మహానాడు సందర్భంగా పులివెందులలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ జెండాలు చించిన కేసులో నిందితులు గా



ఉన్న ఆరుగురిని పోలీసులు విచక్షణా రహితంగా కొట్టారని లాయర్ ఓబుల్ రెడ్డి ఆరోపించారు. ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ఆ ఆరుగురికి కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రి నందు 24 గంటల్లో వైద్య పరీక్షలు చేయించి నివేది క అందజేయాలని ఇచ్చిన ఆర్డర్ కాఫీని గురువారం ఆయన పులివెందుల అర్బన్ ఎస్ఐ విష్ణు నారాయణకు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత నెల 28న జెండాల చించిన కేసులోని 6 మందిని పోలీసులు విచక్షణ రహితంగా కొట్టారని వీరిని వైద్య పరీక్షల నిమిత్తం పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రలోభాలకు లోనైన మెడికల్ కళాశాల సూపరిడెంట్ సక్రమంగా విధి నిర్వహణ చేయలేదని భావించిన తాము హైకోర్టును ఆశ్రయించినట్లు ఆయన తెలిపారు. హైకోర్టు ఆరుగురికి కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి తమకు నివేదిక సమర్పించాలని పోలీసులను ఆదేశించిన ఆర్డర్ కాఫీని నేడు పులివెందుల ఎస్ఐ విష్ణు నారాయణకు అందజేసినట్లు ఆయన తెలిపారు.

## దేవదాయ శాఖ అధికారులు...
# కక్ష సాధింపు మానుకోవాలి: సిపిఎం

**నందికొట్కూరు జూన్ 19 సూర్య న్యూస్ :** మండలంలోని కొణిదెల గ్రామంలో పేదలు సాగు చేసుకుంటున్న భూమిని దేవదాయ భూమి పేరుతో దేవదాయ శాఖ అధికారులు గ్రామ పెద్దలు కలిసి వినాయక భూమి అంటూ రెండు పేద కుటుంబాలను వేధింపులకు గురి చేస్తున్నారని గురువారం కొణిదెల గ్రామంలో జరప తలపెట్టిన దేవాలయం భూమి వేళమును అడ్డుకునేందుకు గ్రామానికి చేరుకోవడం జరిగింది, ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వేలమును నిలుపుతున్నట్లు తెలిపి అధికారులు వెళ్లిపోయారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పి. పక్కిరి సాహెబ్, టి, గోపాలకృష్ణ,ఎమ్మార్పీఎస్ నందికొట్కూరు నియోజకవర్గం ఇన్చార్జి కోట ప్రభాకర్ మాదిగ, మాట్లాడుతూ, కొణిదెల గ్రామానికి చెందిన వినాయక దేవాలయానికి భూమి లేనప్పటికీ దేవదాయ శాఖ అధికారులు పేదలు బహిరంగ వేలంపాటలో దక్కించుకొని పేదలు సాగు చేసుకుని జీవిస్తున్న రెండు పేద కుటుంబాలపై కక్ష సాదిపుతో ఇప్పటికే మూడు పర్యాయాలు గ్రామంలో వినాయక భూమి అని వేలం వేస్తామని దండోరా వేసి వాయిదా వేయడంలో ఆంతర్యం




ఏమి అని వారు ప్రశ్నించారు, గ్రామ పెద్దలతో కలిసి రెండు పేద కుటుంబాలను మనోవేధింపులకు గురి చేస్తున్న గ్రామ పెద్దలపై,దేవదాయ శాఖ అధికారులపై జిల్లా ఉన్నత అధికారులు కేసు నమోదు చేసి జైలుకుపంపాలని వారు డిమాండ్ చేశారు, పేదలపై రాజకీయాలు చేయడం సరైనది కాదని నిజంగా దేవదాయ శాఖకు చెందిన భూమి అయితే దాదాపు పది సంవత్సరాలు గా వేలంపాటలు నిర్వహించకపోవడం లో అధికారులు తప్పిదం ఉందని వారు తెలిపారు, రెవిన్యూ అధికారులు, దేవదాయ శాఖ అధికారులు భూమి ఎవరిది అని తేల్చాలని అన్నారు, అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా రెండు పేద కుటుంబాలు బలి కావాల్సి వచ్చే పరిస్థితి ఉందన్నారు, స్థానిక రాజకీయాలతో ముడిపెట్టి పేద కుటుంబాలను బలి తీసుకోవద్దని వారు హెచ్చరించారు, ఇప్పటికైనా ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని ఆ కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం, ఎమ్మార్పీఎస్ నాయకులు బెస్తరాజు, ఎస్ ఉస్మాన్ బాషా, కొంగర వెంకటేశ్వర్లు, ఈశ్వరమ్మ, దూదేకుల బాబు, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ తాలూకా సీనియర్ నాయకులు పరమాల రాజు, బెస్త మల్లేశ్వరి, గోవుల లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు
# టిసి వరుణ్‌ని కలిసిన జనసైనికులు


**పామిడి జూన్ 19 సూర్య న్యూస్:** జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు మరియు అహుడా చైర్మన్ టీసీ వరుణ్ ని గురువారం అహుడ చైర్మన్ కార్యాలయము నందు పామిడి




జనసేన పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది అనంతరం జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ పామిడి లో జనసేన పార్టీ గత కొద్ది రోజులు ఉండి పార్టీ కి ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తుంటే కొంతమంది పార్టీలో ఉన్నవారు మాకు తెలియకుండా మీరు చేస్తే ఎలా ఏదైనా మాకు చెప్పే చేయాలని హుక్కుమ్ జారీ చేస్తున్నారని పా మిడి మండల జనసైనికులు జిల్లా అధ్యక్షుడికి సమస్యలు తెలియజేశారు అనంతరం జిల్లా అధ్యక్షులు టిషి వరుణ్ మాట్లాడుతూ మీరు పార్టీ కోసం ఎవరైనా పని చేయొచ్చు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించింది అందరి కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలి.ఎక్కడైనా చిన్న చిన్న పొరపాటు ఉంటే మీరందరినీ కలిపి పార్టీ కోసం పనిచేసేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి షేక్షావలి, సంయుక్త కార్యదర్శి జమీర్,జనసేన పార్టీ నాయకులు వడ్డే రాము, లాయర్ సతీష్, కత్రిమల సుబ్బు, సిద్ధ, చిన్న, అశోక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ పాఠశాలలను యధాతధంగా
# కొనసాగించండి

**జగ్గయ్యపేట జూన్19 సూర్య న్యూస్ :** మండలంలోని తక్కెళ్ళపాడు, అగ్రహారం, అన్నవరం, ధర్మవరప్పాడు తండా, వేదాద్రి, రావిరాల గ్రామాలలో గత 30



సంవత్సరాలుగా ఈ గ్రామాలలో ప్రాథమికోన్నత పాఠశాలలుగా ఉన్న పాఠశాలలను ప్రాథమిక పాఠశాలలుగా ప్రతిపాదించడం వలన స్థానిక విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయంపై వివిధ గ్రామాల నుండి విద్యార్థుల తల్లిదండ్రులు జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ను కలిశారు.ఆ పాఠశాలలను మునుపటి లాగే ప్రాథమికోన్నత పాఠశాలలు గానే కొనసాగించాలని వినతి పత్రాన్ని అందజేశారు.ఎడ్యుకేషన్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు గింజుపల్లి రమేష్, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, ధర్మవరపుపాడు తండా గ్రామ సర్పంచ్ గుగులోతు మనీ హుస్సేన్ మరియు వివిధ గ్రామాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రవరం ఏడిగా సుభాని భాష

**రుద్రవరం జూన్ 19 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని పశు సంవర్ధక శాఖ ఏడిగా



గురువారం సుభాని భాష బాధ్యతలను చేపట్టారు. గతంలో ఇక్కడ ఏడిగా విధులు నిర్వహిస్తున్న గిడ్డయ్య కర్నూల్ జిల్లా కేంద్రానికి బదిలీ కాగా, కర్నూలు జిల్లా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సుభాని భాష ను సంబంధిత ఉన్నతాధికారులు బదిలీ చేయడంతో గురువారం ఆయన బాధ్యతలను చేపట్టారు.

## తిరుమలగిరి శ్రీవెంకటేశ్వరునికి
# లక్ష మల్లెల పూజ

**జగ్గయ్యపేట జూన్19 సూర్య న్యూస్:** మండలంలోని తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో అత్యంత వైభవంగా



గురువారం శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి లక్ష మల్లెల పూజ నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి రామ కృష్ణ చార్యులు మరియు ఆర్చక బృందం ఆధ్వర్యంలో శ్రీ స్వామి వారికి లక్ష మల్లెపూల పూజ మరియు పూర్ణాహుతి జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమీషనర్ నూతక్కి వెంకట సాంబశివరావు, చైర్మన్ కొమరగిరి భరద్వాజ్, మాజీ చైర్మన్ దర్శి విజయ నరసింహారావు, గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది, భక్తులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విత్తనాల షాపులను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

**చింతలపూడి జూన్ 19 సూర్య న్యూస్ :** చింతలపూడిలో విత్తనాల షాప్ లు తనిఖీ నిర్వహించిన్న జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ భాషా ఆయన మాట్లాడుతూప్రతి యొక్క రైతు విత్తనాలు




కొనుగోలు చేసినప్పుడు వారికీ బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని, తెలియచేశారు. ఎం ఆర్ పి, కి మించి అధిక ధరలకు అమ్మకూడదు అని, నాణ్యత గల విత్తనాలు అమ్మాలని, సూచించడం జరిగింది. మరియు తనిఖీ చేసిన వరి విత్తనాలు నుండి శాంపిల్స్ తీసుకోవడం జరిగింది. ఈ తనిఖీ లో భాగంగా చింతలపూడి మండల వ్యవసాయ సంచాలకులు.బి. నాగకుమార్ చింతలపూడి మండల వ్యవసాయ అధికారి కె. మురళి కృష్ణ పాల్గొనడం జరిగింది.

## జూన్ 21 వ తేదీన జిల్లా అంతటా...
# అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### అన్ని వేదికల్లో కచ్చితంగా ఉదయం 7 గంటలకు కార్యక్రమం ప్రారంభం కావాలి

### ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదు:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు జూన్ 19సూర్య న్యూస్:** జూన్ 21 వ తేదీన జిల్లా అంతటా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణపై గురువారం మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓ లు, తహసీల్దార్లు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21 తేదీన అన్ని వేదికల్లో కచ్చితంగా ఉదయం 7 గంటలకు యోగా కార్యక్రమం ప్రారంభం కావాలని అధికారులను ఆదేశించారు..ఉదయం 6.15 గంటలకు వెన్యూ లో అంతా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. యోగా చేసేందుకు మ్యాట్స్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు.. తాగునీరు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ తదితర ఏర్పాట్లు చేయాలన్నారు..ఏర్పాట్ల కోసం నిధులు విడుదల చేశామని, ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు..






ఎక్కడైనా ఏర్పాట్లు సరిగా చేయకపోతే మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపిడిఓ,తహసీల్దార్ బాధ్యత వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు..రేపు (శుక్రవారం) సాయంత్రం లోపు అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. వేదికలు, ట్రైనర్లు,ఇంచార్జి లు తదితర వివరాలను ఈ రోజు అందచేస్తామని, ఆ మేరకు వేదికల ట్రైనర్ లు, ఇంచార్జి లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి, ఆయా వేదికల్లో కార్యక్రమం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రిజిస్ట్రేషన్ చేసుకున్న పౌరులు అందరూ ఈ కార్యక్రమం లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి మండలానికి ట్రైనర్లను రిజర్వులో ఉంచడం జరిగిందని వారిని ఒక క్లస్టర్ పాయింట్ లో ఉంచి, ఎక్కడైనా ట్రైనర్ లు లేకపోతే వెంటనే వారిని పిలుచుకునేలా ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో పాల్గొనే పబ్లిక్ అంతా కవర్ అయ్యేలా ఫోటోలు, వీడియో లు తప్పనిసరిగా తీసి ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు..ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలన్నారు.ప్రజలకు కూడా కార్యక్రమం గురించి తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలతో మాట్లాడి ఏర్పాట్ల గురించి తెలుసుకున్నారు.ఆయా మున్సిపాలిటీ లు, మండలాల్లో వేదికల ఏర్పాటు, ట్రైనర్లు, ఎంతమంది రిజిస్టర్ అయ్యారు, అన్ని ఏర్పాట్లు చేశారా అని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.టెలి కాన్ఫరెన్స్ మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామికి వైభవంగా
# హంస వాహనం

**విడవలూరు జూన్ 19 సూర్య న్యూస్ :** మండలం లో రామతీర్థం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం



రాత్రి స్వామి అమ్మవార్లకు వైభవంగా హంస వాహన సేవ నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు ఆవుల చలపతి వరలక్ష్మి దంపతులు పొలంబి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవదాయ శాఖ ఆర్చకులు ప్రేరేపి శ్రీకాంత్ శర్మ శ్రీనివాసులు శర్మ లు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు విశేష పూజలు నిర్వహించి బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామి అమ్మవార్లను రామతీర్థం గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకునీ భక్తి శ్రద్ధలతో స్వామి అమ్మవార్లను పూజించారు. వరిని గ్రామానికి చెందిన కందికట్టు సులోచనమ్మ మయూరమ్మ గార్ల కుమారులు వారి జ్ఞాపకార్థం సురేష్ కుమార్ అశోక్ కుమార్ శిఖివాహన్ లు మొబైల్ కార్తెలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సురేష్ ఆలయ కార్య నిర్వహణ అధికారి మల్లికార్జున్ రెడ్డి ఆలయ నిర్వహణ అధికారి బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు టిసిలు ఇవ్వడానికి డబ్బులు వసూలు చేస్తున్న హెచ్ఎంల పైన
# చర్యలు తీసుకోవాలి

**పి ఎస్ యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మొండి నందకిషోర్**

**ధర్మవరం జూన్ 19 సూర్య న్యూస్:** పట్టణంలో ఆర్డీవో కార్యాలయంలో సుజాత గారికి వినతి పత్రం ఇచ్చిన పి ఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు ఈ సందర్భంగా పి ఎస్ యు జిల్లా అధ్యక్షులు మొండి నందకిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు టీసీలు ఇవ్వడానికి విద్యార్థుల తల్లిదండ్రులు దగ్గర డబ్బులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి. ఒక్కొక్క





విద్యార్థి దగ్గర నుంచి 400 నుంచి 700 వరకు డబ్బులు ఇస్తేనే మీకు టీసీలు ఇస్తామని పాఠశాల హెచ్ఎంలు అంటున్నారు. ఈ డబ్బులు ఎందుకు కట్టాలి అని తల్లితండ్రులు అడగగా పాఠశాల అభివృద్ధి చేయడానికి ఈ డబ్బులు వసూలు చేస్తున్నామని చెప్తున్నారు అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కొరకు కోట్ల రూపాయల డబ్బులు ఖర్చు చేస్తున్నామని చెబుతున్న ఈ రకంగా ప్రభుత్వ పాఠశాలల్లో డబ్బులు వసూలు చేయడం సరికాదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో టీసీలు ఇవ్వడానికి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పి ఎస్ యు విద్యార్థి సంఘంగా కోరుతున్నాము లేనిపక్షంలో టిసిలు ఇవ్వడానికి డబ్బులు వసూలు చేస్తున్న పాఠశాల ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పి ఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు అశోక్, గుణవరన్,ప్రవీణ్,రవి తదితరులు పాల్గొన్నారు.

# సూర్య వెలుగు కథనానికి విశేష స్పందన

### గండి అంజన్న భక్తులకు మూలమూర్తి దర్శన భాగ్యం ఎప్పుడో ! ...బుధవారం ప్రచురించిన సూర్య వెలుగు దిన పత్రిక

### సూర్య వెలుగు వార్త కు స్పందించిన కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ...గురువారం గండిక్షేత్రం అభివృద్ధి పనులు పరిశీలన

**వేంపల్లె జూన్ 19సూర్య న్యూస్ :** రాష్ట్రం లోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రం లోని ఆంజనేయ స్వామి మూల విరాట్ దర్శన భాగ్యం



ఎప్పుడు కలుగుతుందో నని కనీసం ఆగస్టు నెలలో జరిగే శ్రావణ మాస ఉత్సవాలకు అయిన ఆంజనేయ స్వామి మూల విరాట్ దర్శన భాగ్యం కలిగించాలని భక్తులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారంటూ బుధవారం రోజు సూర్య వెలుగు జాతీయ తెలుగు దిన పత్రిక లో వార్త ప్రచురితమైంది.దీంతో సూర్య వెలుగు జాతీయ తెలుగు దిన పత్రిక వార్త కు స్పందించిన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి గురువారం గండిక్షేత్రం ను సందర్శించారు.గండి క్షేత్రంలో ఆంజనేయ స్వామి ని దర్శించుకుని ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గండి క్షేత్రంలో జరిగే ఆలయ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.ఆలయ అభివృద్ధి పనులపై గండి ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ, వేంపల్లె జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి , చక్రాయపేట జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి లను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్వయానా శ్రీ రామచంద్రుడే







గండి అంజన్న భక్తులకు మూలమూర్తి
దర్శన భాగ్యం ఎప్పుడో..!
గండిక్షేత్రంలో ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా శ్రీరామ చంద్రుడే
చిత్రీకరించిన ఆంజనేయ స్వామి మూలవిరాట్

వేంపల్లె జూన్ 17సూర్య న్యూస్ : రాష్ట్రం లోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రం లోని ఆంజనేయ స్వామి మూల విరాట్ దర్శన భాగ్యం ఎప్పుడు కలుగుతుందో నని ఆంజనేయ స్వామి భక్తులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. సీతాన్వేషణ లో భాగంగా రావణ సంహారం అనంతరం వాయుదేవుని కోరిక మేరకు గండిక్షేత్రంలో సీతా రాములు విడిది చేశారు. రావణ సంహార యుద్ధ సమయంలో ఆంజనేయ స్వామి రామునికి చేసిన సహాయాన్ని గుర్తు చేసుకుంటూ స్వయంగా శ్రీరామచంద్రుడే ఆంజనేయ స్వామి ని తన బాణం తో ఇక్కడ చిత్రీకరించారు. ఇక్కడ శ్రీరాముడు ఆంజనేయ స్వామి ని చిత్రీకరించిన చిత్రం ప్రపంచంలో ఎక్కడా లేదు. శుభ గడియలు దాటి పోవడంతో ఆంజనేయ స్వామి ఎడమ చేతి చిటికిన వేలు అసంపూర్తిగా ఉండిపోయింది.తదనంతరం శిల్పులు పూర్తి చేయడానికి ప్రయత్నించగా చిటికెన వేలు నుంచి రక్తం స్రవించడంతో, ఇక్కడ ఆంజనేయ స్వామి సజీవంగా ఉన్నారని తెలియడంతో అప్పటి నుంచి ఇప్పటి వరకు గండిక్షేత్రం లోని ఆంజనేయ స్వామి భక్తుల కొంగు బంగారం లా విరాజిల్లుతున్నాడు.గండిక్షేత్రం లో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంతో గత వైకాపా ప్రభుత్వం లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 28 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి గండి ఆలయ మూలవిరాట్ తలుపులు మూసి వేసి అభివృద్ధి పనులు చేపట్టారు.అనంతరం భక్తులకు అందుబాటులోకి చెక్క తో తయారు చేసిన ఆంజనేయ స్వామి ప్రతిమను నెలకొల్పారు.కూటమి ప్రభుత్వం వచ్చేనాటికి కొంత మేర పనులు పెండింగ్ లో ఉండిపోయాయి. ఆ పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా ఆగస్టు లో గండిక్షేత్రం లొ నిర్వహించే శ్రావణ మాస ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా తెలంగాణ , కర్ణాటక , చెన్నై, తదితర రాష్ట్రాల నుంచి దాదాపు 10 లక్షల మంది భక్తులు ఆంజనేయ స్వామి ని దర్శించుకుంటారు. ఇప్పటికి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్నా ఆంజనేయ స్వామి మూలమూర్తి దర్శన భాగ్యం భక్తులకు కలగడం లేదు. ఆగస్టు

తన బాణం తో గండి క్షేత్రంలో ఆంజనేయ స్వామి ని చిత్రీకరించడంతో ఇక్కడ ఆంజనేయ స్వామి సజీవంగా ఉన్నారని తెలిపారు.గండిక్షేత్రం కు భక్తులు అధిక సంఖ్యలో చేరుకుని ఆంజనేయ స్వామి ని దర్శించుకుంటారని తెలిపారు.భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించాలన్న లక్షంతో గత వైకాపా



ప్రభుత్వం లో 28 కోట్ల తో గండి ఆలయ పనులు ప్రారంభించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చేనాటికి కొంతమేర పనులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.ఆ పెండింగ్ పనులను కూటమి ప్రభుత్వం ఇంతవరకు పూర్తి చేయలేదని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం గండిక్షేత్రం పై ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందోనని ప్రశ్నించారు.ప్రతి ఏటా ఆగస్టు



లో గండిక్షేత్రం లో నిర్వహించే శ్రావణ మాస ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి దాదాపు 10 లక్షల మందికి పైగా భక్తులు ఆంజనేయ స్వామి ని దర్శించుకుంటారని తెలిపారు. ఇప్పటికి నాలుగు సంవత్సరాలకు పైగా అవుతున్నా ఆంజనేయ స్వామి మూలమూర్తి దర్శన భాగ్యం ఆంజనేయ స్వామి భక్తులకు కలగడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గండిక్షేత్రం ఆలయ పనులు వెంటనే పూర్తి చేసి ఆలయాన్ని పునః ప్రారంభం చేయాలని ఆంజనేయ స్వామి భక్తుల తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గండి ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ,వేంపల్లి జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, చక్రాయపేట జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి ,వేంపల్లి మండల వైసీపీ కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, వేంపల్లె సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, సింగారెడ్డి రోహన్ నాగిరెడ్డి , కుమ్మరాంపల్లి సర్పంచ్ పొదిలిదాసు మునేష్, వేంపల్లి ,చక్రాయపేట మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### పేర్రర్ స్ఫూర్తితో గ్రామాల్లో వైద్య శిబిరాలు

# ఏర్పాటు చేస్తాం

**గ్రామీణ ప్రాంతంలో వైద్య శిబిరాలు ఎంత అవసరం**

**స్వచ్ఛంద సంస్థల సభ్యులు డాక్టర్ సత్య నిర్ధారన్**

**ధర్మవరం జూన్ 19 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఆకుతోటపల్లి నాగుల కట్ట వద్ద ధర్మపురి పంచాయతీలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య





శిబిరం నిర్వహించడం జరిగిందని స్వచ్ఛంద సంస్థలు సభ్యులు డాక్టర్ సత్య నిర్ధారన్, తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టెర్రర్ వర్ధంతి ప్రాముఖ్యమైన రోజులుగా భావించి అంతర్జాతీయ సంస్థల ప్రోత్సాయ దినోత్సవం గా ప్రకటించి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలియజేశారు, తొలుత స్వచ్ఛంద సంస్థల తో సమావేశం నిర్వహించి పేర్రర్ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలియజేశారు తదుపరి సమస్త అధినేత సోమల రాజు శివరాజు, ఆదేశాలు మేరకు పంటి వైద్యులు మనోజ్ కుమార్, నేత్ర సహా వైద్యులు నాగరాజు, ముఖ్య అతిథులుగా పాల్గొని ఆరోగ్య విషయంలో పై విషయాలు తెలియజేయడం జరిగిందని తెలిపారు 100 మంది వృద్ధులకు రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు భవిష్యత్తులో కూడా గ్రామాల్లో ఇటువంటి శిబిరాలు నిర్వహించాల్సిందిగా వారు స్పష్టం చేశారు, హోట్ ఫుల్ సొసైటీ అధ్యక్షులు శ్రీనివాసులు, బళ్లారి కుంటమల సత్యనారాయణ, ధర్మవరం మున్సిపల్ కౌన్సిలర్ కేత లోకేష్, మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల ఐక్య కోసం బలపితం కోసం వర్ధంతి సందర్భంగా ప్రోత్సహిస్తూ దినంగా ప్రకటించడం, సమాచార వికాసానికి స్వచ్ఛంద సంస్థల అభివృద్ధి తోడ్పడుతుందని తెలియజేశారు. ప్రతినెల ఆకుతోటపల్లి గ్రామం నా సొంత గ్రామం అయినందుకు స్వచ్ఛంద కార్యకర్తగా ప్రతినెల సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు తదుపరి ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు ధర్మవరం మున్సిపల్ కౌన్సిలర్ కేత లోకేష్, స్వచ్ఛంద సంస్థ డాక్టర్ సత్యనిర్ధారణ, డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ నాగరాజు, స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు శ్రీనివాసు, కుంటిమాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 21 నుంచి పాలీసెట్ కౌన్సిలింగ్

**28వ తేదీ వరకు సర్టిఫికెట్ల పరిశీలన..25 నుంచి 30వ తేదీ వరకు కళాశాలల ఎంపిక**

**జులై 1న మార్పులకు అవకాశం..3వ తేదీ సీట్లు కేటాయింపు**

**నంద్యాల జూన్ 19 సూర్య న్యూస్:** పాలిసెట్-25 రాసి అర్హత సాధించిన విద్యార్థులకు పాలిటెక్నిక్ లో చేరెందుకు ఈనెల 21 నుంచి కౌన్సిలింగ్ జరగనున్నది. 28వ తేదీ వరకు



ర్యాంకుల వారిగా సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ నిర్వహిస్తారు అని నంద్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ జి శైలేంద్ర కుమార్ తెలిపారు. 25వ తేదీ నుంచి 30వ తేదీ వరకు కళాశాల ఎంపిక చేసుకోవాలి. వచ్చేనెల 1వ తేదీ కళాశాలలో ఎంపికలో మార్పులు చేసుకునే అవకాశం ఉంది. మూడవ తేదీన కళాశాలలో సీట్లు కేటాయింపు జరుగుతుంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 7 ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలతో పాటు 5 ప్రైవేట్ పాలిటెక్నికల్ కళాశాలలు ఉన్నాయి. 2050 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈసారి పాలిటెక్నికల్ లో ఉత్తీర్ణులైన వారి సంఖ్య ఎక్కువగా ఉన్నందున సీట్లు భర్తీ పెరగనున్నట్లు అంచనా లో కాలేజీ యాజమాన్యాలు ఉన్నాయి.


**ఉమ్మడి కర్నూలు జిల్లాలో మూడు హెల్ప్ లైన్ సెంటర్లు ..** పాలిసెట్ కౌన్సిలింగ్ ఉమ్మడి జిల్లాలో మూడు హెల్ప్ లైన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఎస్ జి పి ఆర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ కర్నూల్, నంద్యాల గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్, వాసవి పాలిటెక్నికల్ కాలేజ్ బనగానపల్లి కళాశాలలో హెల్ప్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఇవి పని చేస్తాయి.

**సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ర్యాంకుల వారిగా...** పాలిసెట్ కౌన్సిలింగ్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఈ విధంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 21న ఒకటో ర్యాంకు నుంచి 15వేల ర్యాంకు వరకు, 22వ తేదీ 15,001 ర్యాంకు నుంచి 32 వేల ర్యాంకు వరకు, 32,001 ర్యాంకు నుంచి 50వేల ర్యాంకు వరకు, 24వ తేదీ 50,001 బ్యాంకు నుంచి 68 వేల ర్యాంకు వరకు, 25వ తేదీ 68,000 నుంచి 86 వేల వరకు, 26వ తేదీ 86,000 నుంచి 1,40,000 వరకు, 27వ తేదీ లక్షా నాలుగు వేల నుంచి 1,20,000 ర్యాంకు వరకు, 28వ తేదీ 1,20,000 నుంచి చివరి ర్యాంకు వరకు వెరిఫికేషన్ జరుగుతుంది.

**కళాశాల ఎంపిక ఫీజుల చెల్లింపు...** ఈనెల 25,26వ తేదీల్లో ఒకటవ ర్యాంకు నుంచి 50 వేల ర్యాంకు వరకు కళాశాల ఎంపిక చేసుకోవాలి. 27, 28 తేదీల్లో 50,001 ర్యాంకు నుంచి 90 వేల ర్యాంకు వరకు, 29, 30వ తేదీల్లో 90 వేల ఒకటవ ర్యాంకు నుంచి చివరి వరకు ఎంపిక చేసుకోవాలి. కౌన్సెలింగ్ ప్రాసెసింగ్ ఫీజు ఈనెల 20 నుంచి చెల్లించవచ్చు, ఓసి, బీసీ విద్యార్థులు 700 రూపాయలు, ఎస్సీ ఎస్టీ విద్యార్థులు 250 రూపాయలు చొప్పున ఆన్లైన్లో చెల్లించి ఫీజు రసీదు, ఒరిజినల్ సర్టిఫికెట్స్, రెండు జతల జిరక్స్ కాపీలతో కౌన్సిలింగ్ కు హాజరు కావలెను.

## రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా పూజలు

**వేంపల్లె జూన్ 19సూర్య న్యూస్:** కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా గండిక్షేత్రం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పులివెందుల



నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గండి క్షేత్రంలో రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా వీరాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ వేంపల్లి మండల అధ్యక్షులు బీగాల రామకృష్ణారెడ్డి, చక్రాయపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### ఎస్.కె.పి డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో....

# అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**గుంతకల్లు జూన్ 19 సూర్య న్యూస్ :** భారత దేశం గర్వంగా ప్రపంచానికి అందించిన ఒక అమూల్యమైన సంపద యోగ శాస్త్రం 2015వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం గౌరవంగా నిర్వహించబడుతుంది. 2025వ సంవత్సరం లో గుంతకల్లు లోని ఎస్.కె.పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అ) యోగా దినోత్సవాన్ని ఒక నెలపాటు నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా మే 21 నుండి జూన్ 21 వరకు అనేక కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యాచరణల మొత్తం పర్యవేక్షణ ప్రిన్సిపాల్ డా. లక్ష్మయ్య నేతృత్వంలో జరిగింది.

**ప్రతి వారానికీ ప్రత్యేక కార్యక్రమాలు:**

**మొదటి వారంలో (21 మే - 27 మే)** యోగా పై అవగాహన కల్పించే సదస్సు నిర్వహించబడింది. డా. పి. జనార్దన్ శాస్త్రి ,వాణిజ్య విభాగం సీనియర్ ఫ్యాకల్టీగా పాల్గొని, యోగా శరీరానికి మాత్రమే కాదు, మనస్సు మరియు ఆత్మకు కూడా లాభదాయకమని తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులు, మరియు కాలేజీ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**రెండో వారంలో (28 మే - 3 జూన్)**అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీలో విద్యార్థులు చేతపట్టికలు, ప్లకార్డులతో ప్రజల్లో చైతన్యాన్ని కలిగించారు. యోగ తో ఆరోగ్య జీవితం నిత్య యోగం - నిరంతర ఆరోగ్యం" వంటి నినాదాలతో నగర ప్రజల దృష్టిని ఆకర్షించారు.

**మూడో వారంలో (4 జూన్ - 10 జూన్)** నిబంధ రచన పోటీ నిర్వహించబడింది. యోగా ప్రాచీన భారతీయ తత్వ శాస్త్రం అనే అంశంపై విద్యార్థులు ఉత్తమమైన వ్యాసాలు





రాశారు. విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేయబడిన సందర్భంగా డా. కె. గోపి నాయక్ చరిత్ర అధ్యాపకులు మాట్లాడుతూ యోగ అనేది ఒక దేశ, కాల పరిమితిని దాటి ప్రపంచమంతటా ఆచరించదగిన జీవన పద్ధతి అన్నారు.

**నాలుగో వారంలో (11 జూన్ - 17 జూన్)** పోస్టర్ ప్రదర్శన పోటీలో విద్యార్థుల చిత్రలేఖన నైపుణ్యాలు మెరిశాయి. యోగా ఆసనాలు, ధ్యానం, ఆరోగ్య లక్షణాలు, ప్రాణాయామం మొదలైన అంశాలను కళాత్మకంగా ప్రదర్శించారు. బహుమతులతోపాటు, పోటీ ద్వారా విద్యార్థుల లోపల కలిగిన ఆత్మవిశ్వాసం ప్రత్యేకంగా ప్రశంసించదగ్గది. యోగ అభ్యాస శిక్షణ శిబిరం నిర్వహించబడింది. ప్రతిరోజూ ఉదయం 8:00 నుంచి 9:00 గం వరక నిర్వహించబడిన ఈ శిక్షణలో డా. సి. బాలకృష్ణ , తెలుగు శాఖ లెక్చరర్ మరియు యోగా ట్రైనర్గా విద్యార్థులకు వివిధ ఆసనాలు, ధ్యాన సూత్రాలు, మరియు ప్రాణాయామ పద్ధతులను బోధించారు. ముఖ్యంగా సూర్యనమస్కారాలు, భ్రామరీప్రాణాయామం, వజ్రాసనం, పశ్చిమోత్తానాసనం, శవాసనం వంటి ఆసనాలు ప్రాముఖ్యత పొందాయి. విద్యార్థులు యోగా పట్ల ఆసక్తిని కనబరిచి, దానిని నిత్య జీవితంలో అనుసరించేందుకు సంకల్పం చేశారు. డా. పి. జనార్దన్ శాస్త్రి మాట్లాడుతూయోగ అనేది కేవలం శారీరక వ్యాయామం కాదు. ఇది మన శరీరం, మనస్సు, ఆత్మను శుద్ధి చేసే ధర్మం డా. కె. గోపి నాయక్ పేర్కొన్నారు. చరిత్రలో గౌతమ బుద్ధుడు నుండి ఆధునిక యోగ గురువుల వరకు ప్రతి ఒక్కరు యోగాన్ని జీవన మార్గంగా పాటించారు. ప్రతి విద్యార్థి రోజుకు కనీసం 20 నిమిషాలు యోగం చేస్తే, ఒత్తిడి, దుఃఖం తగ్గుతుంది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇది చదువుపై ఏకాగ్రత ను పెంచుతుంది. ఈ యోగా దినోత్సవం కేవలం ఒక కార్యక్రమం కాదు, ఇది ఒక జీవన దారిలో కొత్త అడుగు. మన కళాశాల యోగా ప్రాధాన్యతను గుర్తించి, ప్రతి విద్యార్థి దానిని ఆచరించాలన్న ఉద్దేశంతో ఈ నెలపాటు కార్యక్రమాలు చేపట్టాం. ఇది భవిష్యత్తులో సుస్థిర ఆరోగ్యానికి బీజంగా మారుతుంది అని తెలిపారు.

### తులసిరెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ

# పుట్టిన రోజు వేడుకలు

**వేంపల్లె జూన్ 19సూర్య న్యూస్ :** కాంగ్రెస్ అగ్ర నాయకులు, ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు రాహల్ గాంధీ ప్రధానమంత్రి కావడం దేశానికి చారిత్రిక



అవసరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. గురువారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ 55 వ పుట్టిన రోజు ను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంచిపెట్టారు. అనంతరం తులసి రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ప్రజా స్వామ్యానికి, నియంతృత్వానికి, గాంధేయ వాదానికి, గాడ్సే వాదానికి మధ్య సైద్ధాంతిక పోరాటం జరుగు చున్నదన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ ప్రజా స్వామ్యానికి, లౌకిక వాదానికి, గాంధేయ వాదానికి ప్రతీక అన్నారు. మోడీ పాలనలో దేశం అప్పుల భారత్ అయిందని ధ్వజమెత్తారు. 1947 నుంచి 2014 వరకు 67 సంవత్సరాలలో పండిట్ నెహ్రూ మొదలుకొని మన్మోహన్ సింగ్ వరకు 12 మంది ప్రధానుల పాలనలో కేంద్ర ప్రభుత్వం 46 లక్షల కోట్ల రూపాయల అప్పు చేయగా,11 సంవత్సరాలలో మోడీ ప్రభుత్వం అదనంగా 140 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం చారిత్రిక అవసరమని తులసి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు సుబ్రమణ్య శర్మ, రామాంజనేయ రెడ్డి, వెంకటేష్, ఉత్తన్న, జానకి రాం, మాబూ, రాఘవయ్య, వేమా రాజా, వేమయ్య, నాగరాజు,రమణ, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా రాహుల్ గాంధీ

# జయంతి వేడుకలు

**హిందూపురం జూన్ 19సూర్య న్యూస్:** కబోయే భావి భారత ప్రధాని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలుఘనంగా నిర్వహించడం జరిగింది. గురువారం శ్రీ సత్య



సాయి జిల్లా హిందూపురం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు యం. యచ్. ఇనాయతుల్లా నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు యం. యచ్. ఇనాయతుల్లా మాట్లాడుతూ రాహుల్ గాంధీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆనందం, మంచి ఆరోగ్యం మరియు సానుకూల మార్పు తీసుకురావడానికిబలాన్నితీసుకురావాలి. రాజ్యాంగ విలువల పట్ల మీ అచంచల నిబద్ధత మరియు ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనే మీ అజేయ ధైర్యం ప్రశంసనీయమని అన్నారు. మీరు అధికారంతో నిజం మాట్లాడటం కొనసాగించండి మరియు కోట్లాది మంది భారతీయుల స్వరంగా ఉండండి, కరుణ మరియు సామరస్యం యొక్క సందేశాన్ని వ్యాప్తి చేయండి అని డిసిసి అధ్యక్షులు పేర్కొన్నారు. భారత దేశ ప్రజలు రాహుల్ గాంధీని భారత దేశ ప్రధానమంత్రిని చేయడానికి ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ యని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల బస్సుల తనిఖీ చేయండి

**ఫిట్నెస్ లేని బస్సులను తక్షణమే సీజ్ చేయాలి ..ఆర్టీవో కి బిసి,ఎస్సీ,ఎస్టి, సంఘాల వినతి పత్రం అందజేత**

**మిర్యాలగూడ జూన్ 19 సూర్య న్యూస్ :** పట్టణంలో ప్రైవేటు పాఠశాలలో బస్సులను ఫిట్నెస్ తనిఖీలు నిర్వహించాలని మిర్యాలగూడ ఆర్టీవోకి బిసి, ఎస్సీ,ఎస్టి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ మిర్యాలగూడలో కొన్ని స్కూల్ బస్సులు ఫిట్నెస్ కి అనుకూలంగా లేవని అలాగే కాలం చెల్లిపోయిన బస్సులను వినియోగిస్తూ పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అలాంటి బస్సులను తక్షణమే సీజ్ చేయాలని వారు అన్నారు. స్కూల్ బస్ ఫీజ్ పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి వేలకు వేల రూపాయలు వసూలు చేస్తూ ఫిట్నెస్ లేని బస్సులను వినియోగిస్తున్నారని అన్నారు



అలాగే బస్సు నడిపే డ్రైవర్లకు 60 సంవత్సరాలు పైబడి న వారిని డ్రైవర్లుగా కొనసాగించోద్దని అలాగే మద్యం తాగి బస్సులు నడిపే వారిపై యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ నాయకులను తాళ్లపల్లి సురేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, పరంగి సురేష్, లంబాడి హక్కుల పోరాట సమితి, జిల్లా నాయకులు రవి నాయక్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు గాదగోని మహేష్ గౌడ్, లక్ష్మణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్స్ పంపిణీ

**చింతలపూడి జూన్ 19 సూర్య న్యూస్ :** చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ఆదేశాల మేరకు చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడ నాగభూషణం ఆధ్వర్యంలో పాత చింతలపూడి గ్రామంలోని ఎంపీపీఎస్(ఎస్సి)పాఠశాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన డా. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్స్ ను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ,ముగ్గురు కలిసి ప్రతిష్ఠాత్మంగా తీసుకున్న తల్లికి వందనం కార్యక్రమం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో సంతోషంగా కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నారని అదేవిధంగా బ్యాగులు,షూస్, తదితర విద్యాసామాగ్రి ఎంతో క్వాలిటీతో





ఉన్నాయని అనీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుజాత,సహోపాధ్యాయులు కూసం దామోదర్, సీనియర్ టిడిపి నాయకులు నక్క భాస్కరరావు, ఎస్సీ సెల్ చింతలపూడి టౌన్ కార్యదర్శి బోడా సాగర్, అంగన్వాడి హెల్పర్ కమల మహిళలు,విద్యార్థులు,స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోర్టు ఆదేశాలతో... రైతులకు న్యాయం

### గోడౌన్లో నిల్వంచిన విత్తనాలు విడుదల

### ఆలూరు సిఐ,చిప్పగిరి ఎస్సై రెవెన్యూ,పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో రైతులకు అందజేత

**ఏపీ స్టేట్ బ్యూరో జూన్ 19 సూర్య న్యూస్ :** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని మండల కేంద్రంమైన చిప్పగిరి లో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ వేర్ హౌస్ నందు రైతులు





నిల్వ ఉంచిన పప్పుశనగ విత్తనాలు,జొన్నలు కోర్టు ఆదేశాల మేరకు ఎట్టకేలకు సదరు రైతులకూ అందజేశారు. గురువారం ఆలూరు సిఐ రవిశంకర్ రెడ్డి,చిప్పగిరి ఎస్సై ఏపీ. శ్రీనివాసులు, ఆర్ఐ సునీత,వీఆర్వో ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి ప్రమీల ఆధ్వర్యంలో కోర్టు ఆదేశాల మేరకు సదరు గోడౌన్ తాళాలు తీయించి రైతులకు అంద జేశారు.గత కొన్ని నెలల క్రితం గోడౌన్ నందు ఆయా బ్యాంకులో రైతులు పేరట రుణాలు తీసుకుని వాటిని రైతులకు తెలియకుండా నిలువ ఉంచిన పప్పుశనగ,జొన్న,బస్తాలను గౌడన్ యజమాని అమ్ముకున్నారన్న కారణంతో కొన్ని పత్రికలలో ప్రచురితం అయ్యాయి.దీంతో ఆర్య దన్ బ్యాంక్ అధికారులు అప్పట్లో చిప్పగిరి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు.బ్యాంక్ అధికారుల ఫిర్యాదు మేరకు గౌడన్ యజమాని నారాయణస్వామి పై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో పలువురు రైతులు తమ గోడౌన్ నందు నిల్వ ఉంచిన ఇప్పించాలని కోర్టును ఆశ్రయించారు. దీంతో ఎట్టకేలకు గోదాంలో నిల్వ ఉంచిన సరుకు భద్రంగా ఉందని ఇందులో గౌడన్ యజమాని తప్పేం లేదని రైతులు చెప్పారు.బాధిత రైతులకు వెంటనే అప్పగించాలని కోర్ట్, పోలీసు అధికారులను ఆదేశించింది.దీంతో కోర్ట్ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు గురువారం మధ్యాహ్నం 4గురు రైతులకు 325 క్వింటాలు శనగ ధాన్యాన్న, 13 మంది రైతులకు 3103 క్వింటాలు జొన్న ధాన్యాన్ని అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.దీంతో తమ ధాన్యాన్ని అప్పగించేందుకు సహకరించిన గౌరవ కోర్టుకు,మరియుపోలీస్,రెవెన్యూ,పంచాయతీ,బ్యాంకు అధికారులకు రైతులు అభినందనలు తెలుపుతూ హర్ష వ్యక్తం చేశారు.

# నగర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నడుస్తోంది

### : ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

**రాజమహేంద్రవరం (సిటీ )జూన్ 19 సూర్య న్యూస్:** రాజమహేంద్రవరం నగరంలో అభివృద్ధికి ముందు కూటమి ప్రభుత్వం, తరువాత కూటమి ప్రభుత్వం అనే తేడా స్పష్టంగా కనిపిస్తోందని



సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. బుధవారం 9వ డివిజన్లో కోటి 31 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే వాసు... ఎస్బీఐ కాలనీ పార్కు వద్ద రూ. 61 లక్షలు, జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న హోమ్ కంఫర్ట్స్ వద్ద రూ. 70 లక్షలతో రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. గత ఏడాది కాలంలో ఈ డివిజన్ లోనే సుమారు రూ.7 కోట్ల అభివృద్ధి పనులు పూర్తయ్యాయన్నారు. అభివృద్ధిని నాలుగైదు ప్రాంతాలకు మాత్రమే పరిమితం చేసిన గత వైకాపా పాలకుల మాదిరిగా కాకుండా... నగరంలోని ప్రతి ప్రాంతాన్ని సమానంగా అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతి డివిజన్లో మెయిన్ రోడ్లతోపాటు ఇంటర్నల్ రోడ్లనూ నిర్మిస్తున్నామని... మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. "వైకాపా హయాంలో 9వ డివిజన్లో మౌలిక సదుపాయాలపై పూర్తిగా నిర్లక్ష్యం వహించారు. సంవత్సరాల తరబడి కల్వర్టుల పనులను ప్రారంభించక ప్రజలను ఇబ్బందులకు గురిచేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అదే ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తోంది," అని ఆయన వివరించారు.రాష్ట్రంలో తమ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తోందని, అవసరాలను గుర్తించి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే నగర అభివృద్ధికి రూ. 250 కోట్ల మేర పనులు కొనసాగుతున్నాయని, నాణ్యతతో?రు ఎలాంటి లోపం లేకుండా పనులు పూర్తవుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోసూరి చండీప్రియ, మరుకుర్తి శివకుమార్, ముసిని బాబురావు, సీహెచ్ రామారావు, విశ్వనాథరాజు, సజ్జా సుబ్బారావు, కంటిపూడి రాజేంద్రప్రసాద్, మహబూబ్ ఖాన్, సలాది ఆనంద్, తీడా ఆదిబాబు, కాంట్రాక్టర్లు, ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల జూన్ 19 సూర్య న్యూస్:** ఈనెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసేలా జిల్లా అధికారులు సమిష్టి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులతో మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా, విజయవంతంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న యోగ ప్రదేశాల రిజిస్ట్రేషన్ లను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి యోగా శిక్షకులను కూడా కేటాయింపు చేయాలన్నారు. అన్ని గ్రామ, మండల, మున్సిపల్, జిల్లా ప్రదేశాల్లో ఉ.6:30గం.లకు అందరూ హాజరై, ఫోటోలు తీసేలా చూడాలన్నారు.యోగ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు అందజేయాలన్నారు. అదే విధంగా జిల్లా అధికారులు సంబంధిత కార్యాలయపు సిబ్బంది అందరూ కూడా యోగ కార్యక్రమంలో పాల్గొవాలన్నారు. యోగా శిక్షణా ఇచ్చిన గురువులకు సర్టిఫికెట్స్ అందజేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థలు, కళాశాలలోని విద్యార్థులందరూ యోగా కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేలా చూడాలని డిఈఓ, డివిఈఓ లను కలెక్టర్ ఆదేశించారు.

# ఆర్డిటి సంస్థ సేవలను పునరుద్ధరించాలి

### - ఆర్డిటి.సి.డి.సి.సభ్యులు

**హొళగుంద జూన్ 18సూర్య న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో అభివృద్ధి చేయటం కోసం ఏంతో ప్రతిష్టాత్మకంగా 1969 వ సంవత్సరంలో స్పెయిన్ దేశస్థుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఏర్పాటుచేసిన ఆర్డిటి సంస్థను ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని ఆర్డిటి సి డి సి సభ్యులు వివిధ గ్రామాల ఎస్సీ ఎస్టీ బీసీలు గురువారం స్థానిక తహసిల్దారు నిజాముద్దీన్ కు వినతి పత్రాన్ని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ వెనుకబడిన ప్రాంతాల లోని ఎస్సీ ఎస్టీలు మరియు గిరిజనుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిందని అంతేకాకుండా వారిలో నైపుణ్యాన్ని వెలికి తీసి చైతన్య పరిచేందుకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను సొంత నిధులతో ఏర్పాటు చేసిందని అలాంటి సంస్థను అవినీతి నిధుల పేరిట ప్రభుత్వం ఆ సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ లను కొనసాగించకపోవడం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని అణచివేయటమేనని వారు అన్నారు. ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ సేవా విభాగంలో గిరిజనులను ఎస్సీ ఎస్టీలను అభివృద్ధి పరచడమే కాక వారిలో నూతన ఉత్తేజంతో విద్య ఉపాధి వైద్యం తదితర రంగాలలో అందరిని ఆదుకుందన్నారు. అంతేకాక ఎస్సీ ఎస్టీల వెనుకబడిన వారికి అభ్యున్నతి కోసం సి డి సి కమిటీలను ఏర్పాటు చేసి వారిలో నూతన విద్యా




ఉపాధి అవకాశాలను ఏర్పాటు చేసిన ఘనత ఆర్ డి టి సంస్థలని అలాంటి సంస్థ కార్యకలాపాలను నిలిపివేయటం ఎస్సీ ఎస్టీల గిరిజనుల అభివృద్ధిని నిలిపివేయటమేనని మండిపడ్డారు. పేద విద్యార్థులకు ఆర్డిటి సంస్థ ద్వారా ఆర్డిటి సెట్ ను ఏర్పాటుచేసి వారికి పూర్తిగా ఉన్నత చదువులను ఉచితంగా అందించటం, హొళగుంద మండలకేంద్రంలో జూనియర్ కళాశాల కూడా ఆర్డిటి సంస్థ కట్టించిందేనని, మండలంలోని వివిధ గ్రామాలలో 500 ఇళ్లు మరియు 15 కమ్యూనిటి హాల్స్, మరియు ఒంటరి మహిళలకు ప్రతినెల నిత్యవసర సరుకులు, ఒకటి నుండి పదవ తరగతి నిరుపేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం 700 రూపాయల చొప్పున పారితోశిఖాన్ని అందించి ఇంటర్ డిగ్రీ బిఈడి మరియు ఉన్నత చదువులకు స్కాలర్షిప్లను అందించిన ఆర్ డి టి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేయకుండా, సంస్థ సేవలను ఆపివేయటం తగదని వెంటనే ఆర్డిటి సేవలను పునరుద్ధరించేందుకు ఎఫ్ సి ఆర్ ఏ ను ప్రభుత్వం మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి సీడీసి సభ్యులు కోగిలతోట వీరేష్, గోవర్ధన్, నాగరాజు, మార్లమడికి భాస్కర్, నాగర్కన్వి రాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌కు ప్రజాస్వామ్యం పట్ల గౌరవం లేదు

### : తెదేపా సీనియర్ నాయకుడు మలకన్న

**దేవనకొండ జూన్19సూర్య న్యూస్:** జగన్ నీచ,శవ రాజకీయాలు చేస్తూ తాజాగా ఇద్దరి మరణానికి కారణమయ్యారని టిడిపి సీనియర్ నేత మలకన్న విమర్శించారు.విలేకరుల



సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌కు ప్రజాస్వామ్యం పట్ల గౌరవం లేదు.పోలీసులంటే లెక్క లేదు.కోర్టులు, నిబంధనలను ఖాతరు చేయరు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండ లంలోని బెట్టింగ్ వల్ల ఆత్మహత్య చేసుకున్న వ్యక్తిని పరామర్శించడానికి జగన్ వెళ్లడం ఏమిటి అని పరామర్శకు వెళ్లేటప్పుడు మందీమార్బలంతో హడావుడి ఏమిటి అని డీజే పాటలు, తీన్‌మార్లతో ఎవరైనా పరామర్శకు వెళ్తారా!రప్పా రప్పా తలలు నరుకుతామంటూ ఫ్లెక్సీలు ప్రదర్శిస్తారా?' అని నిలదీశారు.ఇలాంటి వికృత చేష్టలకు మద్దతు పలికే జగనే రాజకీయాల్లో కొనసాగేందుకు అనర్హుడన్నారు.కాగా జగన్ స్వార్థ రాజకీయానికి రెండు నిండు ప్రాణాలు బలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ కాన్వాయ్‌లోని వాహనం ఢీకొని సింగయ్య అనే వ్యక్తి తీవ్ర గాయాలై కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నా వైసీపీ నేతలెవ్వరూ ఆయన్ను ఆస్పత్రికి తీసుకెళ్లకుండా రోడ్డు పక్కనే వదిలేశారని, వారంతా మానవత్వం మరచిపోయారని విమర్శించారు.

# బ్రిలియంట్ వరల్డ్ పాఠశాలను ప్రారంభించిన ఎంఇఓ బాలు నాయక్

### విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ను అందించాలి

**మిర్యాలగూడ జూన్ 19 సూర్య న్యూస్ :** పట్టణంలోని రెడ్డికాలనిలో బ్రిలియంట్ పాఠశాలల చైర్మన్ జగన్-స్వాతి సింగపురం సారథ్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రిలియంట్ వరల్డ్ పాఠశాలను గురువారం మండల విద్యాధికారి బాలు నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ పుట్టల శ్రీనివాస్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాలు నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ తరగతి గదుల్లోనే పురుడు పోసుకుంటుందని అన్నారు. ప్రభుత్వ నిభంధనల మేరకు ఫీజులు నిర్ణయించాలని,అధిక ఫీజులు వసూలు చేయొద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అకౌంట్స్ అధికారి ప్రభాకర్ రావు, టీచర్స్, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.





# నువ్వు వైయస్సార్, నీ పార్టీ వైఎస్ఆర్

### తెలుగుదేశం పార్టీ నాది అనడం సమంజసం కాదు

**ఏపీ స్టేట్ బ్యూరో జూన్ 19 సూర్య న్యూస్:** నువ్వు వైయస్సార్ నీ పార్టీ వైఎస్ఆర్, ఫీల్డ్ అసిస్టెంట్ పనితీరులో అక్రమాలకు పాల్పడి ఉంటే అధికారులు విచారణ చేపట్టారు. దీంతో నన్ను ఎక్కడ తొలగిస్తారు అని ముందుగానే నేను టిడిపి, నా పార్టీ టిడిపి, అని బుడమ కాయల దొంగ అంటే భుజాలు తిరిగి చూసుకున్న చందంగా,నీవువ్యవహరిస్తున్నావన్ని కుందన గుర్తి ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్ తీరుపై, ఆ గ్రామ సర్పంచ్ కొండా పురుషోత్తం వీరుచుక్కపడ్డారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ, గత సంవత్సరం నవంబర్ 30 వ తేది పల్లెపండుగలో భాగంగా సీసీ రోడ్లు డ్రైనేజీ లు మరియు గోకులం షెడ్లకు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జి వీరభద్ర గౌడ్ వచ్చారు, అందులో భాగంగా గోకులం షెడ్లకు భూమి పూజ కార్యక్రమానికి వచ్చినప్పుడు కలిసావే తప్ప ,ఏనాడు నువ్వు తెలుగుదేశం పార్టీ కాదు ఇప్పుడు చాలా మంది మేము తెలుగుదేశం వాళ్ళం అని అందరు చెప్పుకుంటారు, గతంలో వైయస్సార్ గవర్నమెంట్ లో ఉన్నప్పుడు నువ్వు మా టిడిపి వాళ్లపై అక్రమంగా అన్యాయంగా ఎన్ని కంప్లైంట్ ఇచ్చి నువ్వు మమ్ములను ఇబ్బంది పెట్టావు, ఇప్పుడు టిడిపి టిడిపి అని చెబుతూ వస్తున్నావ్ అప్పటి వైయస్సార్ ఐదు సంవత్సరాల గవర్నమెంట్ లో మండలంలోని టిడిపి ఫీల్డ్ అసిస్టెంట్లను అందరిని తొలగించారు కానీ నువ్వు ఒక్కడివే పని చేశావు, ఎందుకంటే నువ్వు వైయస్సార్ కాబట్టి నిన్ను అలాగే పెట్టారు .2014 ,2019 సంవత్సరంలో నువ్వు టిడిపి అయితే నువ్వు అప్పుడు ఫీల్డ్ అసిస్టెంట్ నుండి ఎందుకు సస్పెండ్ అయ్యావ్, ఈనెల 7వ తారీకు జాతీయ ఉపాధి హామీ ద్వామ ఏపిడి గ్రామంలోకి వచ్చి నీ పైన అధికారులు ఎంక్వయిరీ చేసి ఆధారాలతో గ్రామస్తులు నిరూపించినప్పుడు అప్పుడు నువ్వు పేపర్ స్టేట్మెంట్ ఇచ్చావు గుర్తుందా, అప్పుడు ఏమని ఇచ్చావు కూటమి నేతలు బెదిరింపులు నన్ను రాజీనామా చేయమని భయపడిస్తున్నారు అని ఇచ్చావు కదా మరి నువ్వు టిడిపి కార్యకర్త ఎలా అవుతావు అని ప్రశ్నించారు. ఇప్పుడు ప్రతి ఒక్కరూ ప్రొద్దు తిరుగుడు పువ్వుల వలె మేము టిడిపి మేము టిడిపి అని అంటూ ఉన్నారు ఇలాంటి మాటలు మానుకోవాలని తెలియజేస్తున్నాను, నీ



పైన నీకే నమ్మకం లేదు , టిడిపి పార్టీ అంటేనే క్రమశిక్షణ గల పార్టీ మేము పార్టీలో ఉన్నాము. కాబట్టి మాకు క్రమశిక్షణ ఓపిక ఉంది కాబట్టి మా అధినేత చెప్పినటువంటి మాటలతో ఎవరినైనా కానీ కించపరచకుండా ఆధారాలతో బయట పెట్టండి అని మా నాయకులు చెప్పిన మాటలతో కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరమైన తర్వాత నీ ఆధారాలతో పాటు పై అధికారులకు కంప్లైంట్ ఇవ్వడం జరిగింది . అన్నారు. దానిపై అధికారులు కుందనకుర్తి గ్రామానికి వచ్చి గ్రామ ప్రజలతో ఉపాధి హామీ కూలీలతో నీ గురించి నువ్వు చేసిన అవినీతి గురించి ఎంక్వయిరీ చేశారు .గ్రామస్తులు ఉపాధి హామీ కూలీలు చెప్పిన విధంగా రిపోర్ట్ తయారు చేస్తూ వారు పరిశీలిస్తామని పై అధికారులకు పంపుతామని చెప్పారు. మా కూటమి ప్రభుత్వం వచ్చినందుకే నువ్వు ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేయగలిగావు అదే మీ వైసిపి గవర్నమెంట్ లో ఒక నెలలోనే అందర్నీ తీసివేశారు. మా టిడిపి వాళ్ళని. అలాంటిది నువ్వు టిడిపి పార్టీ గురించి నేను టిడిపి కార్యకర్తను నా రక్తంలో టిడిపి ఉందని చెప్పడం విడ్డూరంగా ఉంది అన్నారు.

# సైఫాన్ పనులు ఆలసత్వంతో రైతులు ఆందోళన..!

### ర్యాలీ దుర్గమ్మ గుడి వద్ద కల్వర్టు పనులు పూర్తి చేస్తారా తూతూ మంత్రంగా చేసి వదిలేస్తారా..!

**ఆత్రేయపురం జూన్ 19 సూర్య న్యూస్ :** ఎన్నో ఏళ్లుగా పట్టిపీడిస్తున్న ముంపు సమస్య కూటమి ప్రభుత్వం శాశ్వత



పరిష్కారం చూపింది. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ముంపు సమస్యకు పరిష్కారం ఏర్పరిచారు. ర్యాలీ దుర్గమ్మ గుడి సమీపంలో ఉన్న సైఫాన్ పనులు మరమ్మత్తులు నిర్వహించి ముంపునకు గురైన వర్షపు నీటిని దేవర బంద మేజర్ డ్రైను లోకి మళ్లీంచేందుకు మరమ్మతులు చేపట్టారు.అయితే ఇదంతా బాగానే ఉన్నా పైనుండి వచ్చే వరద నీరు ఎటు పోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.ఆత్రేయపురం మండలం ఊబలంక నుండి ర్యాలీ వెళ్లే మార్గ మధ్యలో దుర్గమ్మ గుడి వద్ద సమీపంలో ఉన్న కల్వర్టు ఆ సమీపంలో ఉన్న వేల ఎకరాలు పంట రైతులు,కవులు రైతులు పండిస్తున్నారు. దుర్గమ్మ గుడి వద్ద



ఉన్న పంటచేలా మురికి నీరు వెళ్లే కల్వర్టు గత ఐదు సంవత్సరాలు నుండి సైపాన్ మూసుకుపోవడంతో, కొద్దిపాటి వర్షానికి వరద నీరు ముందుకు వెళ్లట్లేదు అంటూ, రైతులు చెబుతున్నారు. అయితే సైఫాన్ పనులు చేపట్టిన పూర్తిస్థాయి పరిష్కారం చేస్తారా లేక తూతూ మంత్రంగా పనిచేసి వదిలేస్తారా అని, అన్న సందేహం రైతులలో ఆందోళన కలిగిస్తుంది. అలా చేస్తే రానున్న వర్షాకాలంలో పంటలు మునిగి నష్టపోతామని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు, రైతులు. వాడపల్లి లొల్ల తదితర గ్రామాల నుండి వచ్చే వరద నీరు ఈ పంట బోదు మార్గాన్ని వెళ్లాలని వారు చెప్తున్నారు. దుర్గమ్మ గుడి వద్ద కల్వర్టు సైపాన్ పనులు పూర్తి చేయకుండా వదిలేస్తే



భారీగా నష్టపోతాం అని రైతులుఅంటున్నారు ,పంటలు వెయ్యకముందు పని మొదలు పెట్టకుండా వర్షాలు పడే టైంలో మొదలుపెట్టి ఏం చేస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే అక్కడే 30 అడుగుల మేర గొయ్యి ఏర్పడిందని పనులు పూర్తి చేయకుంటే, రానున్న వర్షాలకు రోడ్డు కోతకు గురై సమస్య మరింత పెద్దగా మారి అవకాశం ఉందని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.నాయకులు, అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి కల్వర్టు సైఫాన్ పనులు పూర్తి చేయాలని రైతులు వేడుకుంటున్నారు.